మరిన్ని కథనాల కోసం యూట్యూబ్‌లో ప్రసారమవుతున్న మీ SREECHAKRA NewsTVని వీక్షించవచ్చు. ప్లీజ్, సబ్‌స్క్రైబ్, లైక్.

https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 11 | సంచిక 106 | కర్నూలు | శుక్రవారం 29-05-2026

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi




# ఎన్టీఆర్ అంటే పేదలకు భరోసా.. రైతుకు నేస్తం

## ఎన్టీఆర్‌కు ప్రధాని మోడీ నివాళి



న్యూఢిల్లీ,మే28(శ్రీచక్ర) : మాజీ సీఎం, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు 103వ జయంతి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఘన నివాళులు అర్పించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ప్రధాని ఓ పోస్టు పెట్టారు. 'మహనీయులు ఎన్టీఆర్ గారి జయంతి సందర్భంగా వారికి ఘన నివాళులు. పేదలకు, అణగారిన వర్గాలకు గౌరవాన్ని కల్పించే దిశగా ప్రజా సంక్షేమం, సుపరిపాలన పట్ల ఆయనకున్న అంకితభావం నేటికీ ప్రజల మదిలో చిరస్థాయిగా నిలిచి ఉంది. చలనచిత్ర రంగానికి ఆయన అందించిన సేవలు తరతరాలను అలరిస్తూనే ఉన్నాయి. ఆయన జీవితం, ఆశయాలు ఎంతోమందికి అపారమైన స్ఫూర్తిని అందిస్తూనే ఉంటాయి. నా మిత్రుడు చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్‌లోని ఎన్డీఏ ప్రభుత్వం, ప్రజల కోసం ఆయన కలలుగన్న ఆశయాలను సాకారం చేయడానికి కట్టుబడి ఉంది' అని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు.



అమరావతి,మే 28(శ్రీచక్ర) మాజీ సీఎం, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు తెలుగుజాతి సెంటిమెంట్ అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలని కేంద్రప్రభుత్వాన్ని అడుగుతానని పేర్కొన్నారు. గురువారం రెండోరోజు మంగళగిరిలో జరుగుతున్న మహానాడు వేడుకలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్, టీడీపీ సీనియర్ నేతలు, మంత్రులు నివాళులు అర్పించారు. 1,875 క్లస్టర్ల నుంచి మహానాడుకు టీడీపీ నేతలు, శ్రేణులు భారీగా హాజరయ్యారు. ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకుని మహానాడులో ఆయనకు నివాళి అర్పించే తీర్మానంపై సీఎం ప్రసంగించారు. ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలని మహానాడులో ప్రతిపాదించారు. దేశ అత్యున్నత పౌర పురస్కారంతో ఎన్టీఆర్‌ను సత్కరించాలని సీఎం చంద్రబాబు కోరారు. ని చెప్పుకొచ్చారు.

**ఎన్టీఆర్‌కు భారతరత్న పురస్కారం ఇవ్వాలి**
**యువతను రాజకీయాల్లో ప్రోత్సహించిన మహోన్నతుడు**
**మహానాడు తీర్మానంలో చంద్రబాబు డిమాండ్**



ఎన్టీఆర్ పాలన రైతులకు అండ, మహిళలకు భరోసా, కార్మికులకు అభయం.. యువతకు దిక్సూచి అని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. 1983లో రాజకీయాల్లో యువతకు ఎన్టీఆర్ అవకాశాలు కల్పించారని ప్రస్తావించారు. మహిళలకు ఆస్తి హక్కు కల్పించారని.. భవిష్యత్తులో సమర్థ నాయకత్వం ఉండేలా భవిష్యత్తు కార్యాచరణ చేపడుతున్నామని అన్నారు. నిన్నటి మహానాడులో జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు లోకేశ్ ప్రతిపాదించిన 33 శాతం రిజర్వేషన్‌ను మనమే ప్రారంభిద్దామని తెలిపారు.

# పార్టీలో మహిళా నాయకత్వానికి ప్రోత్సాహం

**పార్టీలో ఎప్పటికప్పుడు సంస్కరణలకు శ్రీకారం**
**11లక్షల మంది మహానాడు కోసం రిజిస్టర్ చేశారు**
**మహానాడులో ఇష్టాగోష్టిగా మాట్లాడిన లోకేశ్**



అమరావతి,మే28 (శ్రీచక్ర) 11 లక్షల మంది పార్టీ క్యాడర్ హాజరై.. మహానాడు మరో సంచలన రికార్డు నమోదు చేసుకుందని టీడీపీ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఈ అటెండెన్స్‌లో వారంతా నమోదు చేయించుకున్నారని వివరించారు. గురువారం మహానాడులో మంత్రి లోకేశ్ ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. రాష్ట్రంలోని నియోజకవర్గాల్లో ఇప్పటి నుంచే మహిళా నాయకత్వాన్ని తయారు చేస్తామన్నారు. పార్టీలో ఎప్పటికప్పుడు సంస్కరణలు తీసుకురావాల్సి ఉందని పేర్కొన్నారు. ఎన్టీఆర్ కాలం నుంచి పార్టీలో మార్పులు చోటు చేసుకుంటున్నాయని చెప్పారు. పదవీకాల పరిమితిని తీసుకు వచ్చింది తామేనని ఈ సందర్భంగా నారా లోకేశ్ గుర్తు చేశారు. ఎన్నికల గురించి కాదు.. సిద్ధాంతపరంగా తాము సంస్కరణలు తీసుకువస్తున్నామని చెప్పారు. గత మహానాడులో తాను ఆరు శాసనాలు గురించి చెప్పానని ఈ సందర్భంగా నారా లోకేశ్ గుర్తు చేశారు. ఇప్పుడు 'నా తెలుగుదేశం.. నా బాధ్యత' అని నిర్ణయం తీసుకున్నామన్నారు. ఎవరైనా తన ప్రసంగం ముందు నా తెలుగుదేశం.. నా బాధ్యత అని చెప్పాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు. ఆలోచించి అందుకు అనుగుణంగా తాము ముందుకు వెళ్లాల్సిఉందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు తాము సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌లాగా తాము ఏకపక్షంగా ఏకగ్రీవాలు చేసుకోమని చెప్పారు. తాము ప్రజాస్వామ్యబద్ధంగా వ్యవహరిస్తామన్నారు. జగన్ ప్రభుత్వ హయాంలో స్థానిక ఎన్నికలలో నామినేషన్ల పేపర్లు లాక్కుని ఎలా వ్యవహరించారనేది అందరం చూశామన్నారు. అందుకనే ఆయన ఏకగ్రీవాలు చేస్తే ఊరుకోమన్నారని చెబుతున్నారని తెలిపారు. నాడు ఆయన చేశాడు కాబట్టే నేడు భయపడుతున్నారంటూ జగన్ వైఖరిని ఈ సందర్భంగా లోకేశ్ ఎండగట్టారు. డీఎస్సీ పరీక్షలు, నియామకాలు పూర్తయిన ఆరు నెలలు తర్వాత అందులో అక్రమాలు జరిగాయని జగన్ ఆరోపించడం ఏమిటని నారా లోకేశ్ సందేహం వ్యక్తం చేశారు. ఆయనకు ఇప్పుడు ట్యూబ్ లైట్ వెలిగినట్లుందంటూ వ్యంగ్యంగా అన్నారు. అప్పట్లోనే కోర్టులో డీఎస్సీపై జగన్ ఎన్నో కేసులు వేయించారని గుర్తు చేశారు. అన్ని పిటిషన్లను కోర్టు కొట్టివేసిందని.. కానీ మమ్మల్ని ఎక్కడా తప్పు పట్టలేదని నారా లోకేశ్ వివరించారు. ఈ అంశంపై





దమ్ముంటే చర్చకు రావాలని జగన్‌కు తాను సవాల్ విసిరానని లోకేశ్ గుర్తు చేశారు. దీనిపై జగన్ స్పందిస్తే బాగుంటుందన్నారు. ఒక్క టీచర్ కానీ.. అధికారి కానీ డీఎస్సీపై ఫిర్యాదు చేయలేదని పేర్కొన్నారు. డీఎస్సీపై నాకు కానీ, ఏ అధికారికి గానీ ఒక్క రూపాయి అయినా ఇచ్చినట్లు నిరూపించాలని జగన్ పార్టీలోని నేతలను ఈ సందర్భంగా లోకేశ్ డిమాండ్ చేశారు. లెవన్ టీమ్ కెప్టెన్‌కు దమ్ముంటే నిరూపించాలని వైసీపీ అధినేత వైఎస్ జగన్‌కు లోకేశ్ సూటిగా సవాల్ విసిరారు. జగన్.. ఆయన కుటుంబ చరిత్రను తవ్వి తీయించారన్నారు. రాజారెడ్డి చేసిన అరాచకాలు, బెరైటీస్ గనుల కోసం వాళ్లు ఎంతమందిని హత్య చేశారనేది జనానికి తెలియచేసిన ఘనత వైఎస్ జగన్‌దేనని ఈ సందర్భంగా నారా లోకేశ్ వ్యాఖ్యానించారు.

# సాగునీటి ప్రాజెక్టులకు టిడిపి పెద్దపీట

**ఎన్టీఆర్ నుంచి చంద్రబాబు వరకు సాగునీటికి ప్రాధాన్యం**
**నదుల అనుసంధానంపై మహానాడులో నిమ్మల వెల్లడి**

అమరావతి,మే28 (శ్రీచక్ర) సాగునీటి ప్రాజెక్టులపై సీఎం చంద్రబాబు దూరదృష్టి అమోఘమని మంత్రి నిమ్మల రామానాయుడు వ్యాఖ్యానించారు. నీటిపారుదల అభివృద్ధికి టీడీపీ ప్రభుత్వాలే పునాది వేశాయని పేర్కొన్నారు. జలం ఉన్న చోటే నాగరికత అభివృద్ధి చెందిందని తెలిపారు. మంగళగిరిలోని టీడీపీ కార్యాలయంలో జరిగిన మహానాడులో 'నీటిపారుదల అభివృద్ధి – నదుల అనుసంధానం'పై మంత్రి నిమ్మల మాట్లాడారు. పల్లెల నుంచి పట్టణాల నుంచి.. మహానగరాలుగా అభివృద్ధి చెందిన పరిస్థితి ఉందని చెప్పుకొచ్చారు. ఈ సత్యాన్ని గ్రహించే.. అనాడు మాజీ సీఎం ఎన్టీఆర్ దగ్గర నుంచి.. నేటి చంద్రబాబు వరకు సాగునీటి ప్రాజెక్టులకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ఇరిగేషన్ శాఖ గురించి మాట్లాడాల్సి వస్తే.. తెలుగుదేశం పార్టీకి ముందు.. ఆ తర్వాత అనే విధంగా ఉందని మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. జగన్ హయాంలో ఇరిగేషన్ శాఖను నిర్వీర్యం చేశారని ధ్వజమెత్తారు. రూ.18 వేల కోట్ల అప్పులు మిగిల్చారని మండిపడ్డారు. హంద్రీనీవా రాయలసీమ జీవనాడి అని.. అలాంటి హంద్రీనీవా గత ఐదేళ్లలో ఒక్క అడుగు కూడా ముందుకు సాగలేదని అన్నారు. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఫేజ్?1ను పూర్తి చేసి.. 727 కిలోమీటర్లకు సీఎం చంద్రబాబు కృష్ణ జలాలను తీసుకువెళ్లారని ప్రస్తావించారు. తుంగభద్ర ప్రాజెక్టు గేట్లు ప్రమాదభరితంగా ఉన్నాయని నిపుణులు హెచ్చరిస్తే.. గొడ్డలిపార్టీ కనీసం పట్టించుకోలేదని మంత్రి నిమ్మల రామానాయుడు ధ్వజమెత్తారు. 2024లో తుంగభద్ర ప్రాజెక్టులోని 19వ గేటు కొట్టుకుపోతే కర్ణాటక ప్రభుత్వం కూడా ఏం చేయలేక పోయిందని చెప్పారు. సీఎం చంద్రబాబు అప్పటికప్పుడు జలాశయాల ఇంజినీరింగ్ నిపుణుడు కన్నయ్యనాయుడుకి ఫోన్ చేశారని వివరించారు. వరద కొనసాగుతుండగానే గేటు పునర్నిర్మాణం చేసి 80 టీఎంసీల నీటిని సముద్రం పాలు కాకుండా చూశారని అన్నారు. రాయలసీమ బిడ్డనని చెప్పుకుంటున్న వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అదే రాయలసీమకు ఎందుకు గొడ్డలి పోటు వేశారో సమాధానం చెప్పాలని మంత్రి నిమ్మల రామానాయుడు ప్రశ్నించారు.




# ప్రజాపక్షం వహించిన నేత ఎన్టీఆర్

**ఎక్స్ వేదికగా పవన్ నివాళి**

అమరావతి,మే28(శ్రీచక్ర) మాజీ సీఎం, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు 103వ జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఘన నివాళులు అర్పించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా డిప్యూటీ సీఎం ఓ పోస్టు పెట్టారు. 'కథానాయకుడిగా ప్రేక్షకుల నీరాజనాలు అందుకుని రాజకీయ జీవితంలోకి వచ్చి– ప్రజాపక్షం వహించిన దివంగత నేత ఎన్టీరామారావు గారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా అందించిన సేవలు మరువలేనివి. ఎన్టీ రామారావు గారు జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పిస్తున్నాను.





# రాష్ట్రాభివృద్ధికి కేంద్ర సహకారం తప్పనిసరి

**ఇది గుర్తించి అడుగులు వేసిన నేత చంద్రబాబు**
**కేంద్ర సహకారంతో అమరావతి, పోలవరంకు మహర్దశ**
**కేంద్ర సాయంపై మహానాడులో కేంద్రమంత్రి పెమ్మసాని**

అమరావతి,మే28(ఆర్ఎన్ఎ): రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందాలంటే కేంద్రం సహకారం తప్పనిసరి అని నమ్మిన నాయకుడు, ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు అని కేంద్ర కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వెల్లడించారు. రాష్ట్ర ప్రజల కలల రాజధాని అమరావతి కోసం రూ.15,000 కోట్లు కేంద్ర బడ్జెట్‌లో కేటాయించిందని వివరించారు. చరిత్రలో ఎవరూ కదిలించలేని విధంగా రాజధాని అమరావతికి చట్టబద్ధత తీసుకొచ్చామని గుర్తు చేశారు. గురువారం టీడీపీ మహానాడులో రాష్ట్రానికి కేంద్ర సహాయం అనే తీర్మానంపై కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడారు. రెండేళ్లలో



రూ.20,000 కోట్ల రైల్వే ప్రాజెక్టులు రాష్ట్రానికి తీసుకొచ్చామని పెమ్మసాని చంద్రశేఖర్ వివరించారు. 316 ఆర్వోబీ పాంట్లు,16 వందే భారత్ రైళ్లు, 73 అమృత్ భారత్ స్టేషన్లు అభివృద్ధి చేస్తున్నామన్నారు. రూ.2,500 కోట్లతో అమరావతిలో రైల్వే ప్రాజెక్టు, సౌత్ కోస్ట్ రైల్వే జోన్ సాధించామని చెప్పారు.

# సంపాదకీయం

## ఒకవైపు శాంతి మంత్రం.. మరోవైపు యుద్ధ తంత్రం..!

పశ్చిమాసియాలో త్వరలోనే శాంతి నెలకొంటుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రపంచానికి శుభవార్త చెప్పారు. ఇరాన్ కూడా యురేనియం వదులుకునేందుకు సిద్ధమైంది. ఈ తరుణంలో ఇక అంతా మంచే జరుగుతుందని భావిస్తున్న వేళ అమెరికా ఆత్మరక్షణ పేరుతో ఇరాన్‌పై భీకర దాడులు మొదలు పెట్టింది. మరోమారు తన సైనిక బలాన్ని ప్రదర్శించింది. ఇరాన్ దక్షిణ తీర ప్రాంతాల్లోని బందర్ అబ్బాస్, క్వెష్మ్ పోర్టు సమీపంలోని సైనిక స్థావరాలు, క్షిపణి లాంచ్ ప్యాడ్లు, సముద్రంలో మైన్లు (మందుపాతరలు) పరచే బోట్లు, నేవీ బేస్‌లపై తీవ్ర దాడులు జరిపింది. అమెరికా సెంట్రల్ కమాండ్ ప్రతినిధి కెప్టెన్ టిమోతీ హాకిన్స్ ఈ దాడులను "ఆత్మరక్షణ చర్య"గా సమర్థించారు. ఇరాన్ తీరం వెంట ఉన్న క్షిపణి స్థావరాలు తమ విమాన వాహక నౌకలు, యుద్ధ నౌకలకు నేరుగా ముప్పు కలిగించాయని, మందుపాతరలు పరచడానికి ప్రయత్నించే బోట్లను ధ్వంసం చేసినట్లు వెల్లడించారు. లర్క్ ద్వీపంలో కనీసం నలుగురు మరణించినట్లు సమాచారం. ఈ దాడుల్లో ఇజ్రాయెల్ కూడా పాల్గొన్నట్లు కొన్ని వార్తా వర్గాలు పేర్కొన్నాయి.ప్రపంచ ఇంధన మార్గాల్లో ఆక్సిజన్‌గా భావించే హార్ముజ్ జలసంధి దాదాపు మూడు నెలలుగా స్తబ్దంగా మారింది. అమెరికా?ఇజ్రాయెల్ కూటమి, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు ఈ కీలకమైన నౌకా మార్గాన్ని అడ్డుకోవడంతో, గ్లోబల్ ఆర్థిక వ్యవస్థకు తీవ్రమైన హెచ్చరిక సంకేతాలు కనిపిస్తున్నాయి. ఈ పరిస్థితి 1967 సూయజ్ కాలువ సంక్షోభాన్ని గుర్తు చేస్తోంది. 1967 అరబ్?ఇజ్రాయెల్ యుద్ధంలో సూయజ్ కాలువలో 15 నౌకలు చిక్కుకుపోయి, ఎనిమిదేళ్లపాటు అక్కడే కూరుకుపోయాయి. 'ఎల్లో ఫ్లీట్'గా ప్రసిద్ధి చెందిన ఆ నౌకలు తుప్పు పట్టి, చరిత్రలో ఒక హెచ్చరికగా మిగిలిపోయాయి. ఇప్పుడు హార్ముజ్‌లోనూ అదే దృశ్యం ఏర్పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఎన్ని రోజులు ఈ దిగ్బంధనం కొనసాగుతుందో, ఎన్ని ఓడలు ఈ జలసంధిలో నిలిచిపోతాయో ప్రస్తుతం ఎవరూ ఖచ్చితంగా చెప్పలేకపోతున్నారు. ఈ సంక్షోభం సైన్స్ ఫిక్షన్ లాగా అనిపించినా, వాస్తవం మాత్రం తీవ్రంగా ఉంది. సంక్షోభం ప్రారంభం నుంచి యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ స్పష్టమైన దూరదృష్టితో ముందుకు వెళ్తోంది. హార్ముజ్‌పై ఆధారపడకుండా చమురు రవాణా చేసేందుకు ప్రత్యామ్నాయ పైప్‌లైన్‌ల నిర్మాణాన్ని వేగవంతం చేసింది. 2027 నాటికి ఈ ప్రాజెక్టు పూర్తి కావొచ్చని అంచనాలు ఉన్నాయి. దౌత్య చర్చలు జరుగుతున్నా, దీర్ఘకాలిక ఉద్రిక్తతలు కొనసాగే అవకాశం ఉందని అబుదాబి అంచనా వేస్తోంది. ఇది ఒక దేశం మాత్రమే కాదు, మొత్తం గల్ఫ్ ప్రాంతం యొక్క భద్రతా వ్యూహంలో భాగం. సంక్షోభం త్వరలో ముగిసి, చమురు ధరలు అనియంత్రితంగా పెరగకుండా సమతుల్యత నిలుస్తుందని వారు నమ్ముతున్నారు. అయితే ఈ ఆశలు ఎంతవరకు వాస్తవ రూపం దాల్చేయనేది ప్రశ్నార్థకం. ప్రపంచవ్యాప్తంగా రోజుకు సుమారు 20 మిలియన్ బ్యారెల్స్ చమురు సరఫరా అంతరాయం కలిగింది. సౌదీ అరేబియా, యూఏఈ వంటి దేశాలు ప్రత్యామ్నాయ మార్గాలు, అత్యవసర నిల్వలు విడుదల చేయడం ద్వారా తాత్కాలికంగా పరిస్థితిని నియంత్రించగలిగాయి. కానీ ఈ నిల్వలు ఎప్పటికప్పుడు అయిపోతాయి. ఇరాన్ సంకల్పం. ఆర్థిక ఒత్తిడి ఇరాన్ వైపు చూస్తే, తీవ్రమైన ఆర్థిక సవాళ్ల మధ్య కూడా వెనక్కి తగ్గే సంకేతాలు కనిపించడం లేదు. నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, కరెన్సీ విలువ క్షీణత వంటి సమస్యలు ఉన్నప్పటికీ, ఉనికి కోసం పోరాటం కొనసాగుతోంది. రెండు వైపులా 'ముందుగా ఎవరు ఒప్పుకుంటారు' అని వేచి చూడడం జరుగుతోంది. ఇలాంటి స్థిరత్వం లేని ఎదురు చూపు ప్రపంచానికి మరింత నష్టం కలిగిస్తుంది. హార్ముజ్‌ను శాశ్వతంగా మూసివేయడం ఎవరికీ లాభదాయకం కాదు. త్వరిత తాత్కాలిక ఒప్పందం అవసరం. అయితే గత చరిత్ర చెప్పినట్లు, ఒక్కసారి సాధారణమైన సంక్షోభాలు కాలక్రమేణా దీర్ఘకాలిక సమస్యలుగా మారే ప్రమాదం ఉంది. ప్రపంచ ఇంధన భద్రత ఇకపై భౌగోళిక రాజకీయాలపై ఆధారపడి ఉండదు. వైవిధ్యపరమైన సరఫరా మార్గాలు, పునరుత్పాదక ఇంధనాల వైపు వేగవంతమైన మార్పు, ప్రాంతీయ దేశాల మధ్య సహకారం ? ఇవి భవిష్యత్ కోసం అనివార్యమైన అడుగులు. చరిత్ర నుంచి నేర్చుకోకపోతే, ఆర్థిక వ్యవస్థలు మాత్రమే కాదు, సమగ్ర ప్రపంచ స్థిరత్వం కూడా ప్రమాదంలో పడుతుంది. సమయం ఇంకా ఉంది, కానీ చాలా తక్కువగా ఉంది. ఏప్రిల్ 7న ప్రకటించిన సీజ్‌ఫైర్ అమలులో ఉన్నప్పటికీ ఇరాన్ తన సైనిక సామర్థ్యాన్ని వేగంగా పునరుద్ధరిస్తోందని అమెరికా ఇంటెలిజెన్స్ గుర్తించింది. ఇది ఇరాన్‌కు స్పష్టమైన హెచ్చరిక. దోహాలో జరుగుతున్న కీలక దౌత్య ప్రయత్నాలుదాడులు జరుగుతున్న అదే సమయంలో ఖతార్ రాజధాని దోహాలో ఇరాన్?అమెరికా దూతల మధ్య కీలక చర్చలు సాగుతున్నాయి. ఇరాన్ పార్లమెంటు స్పీకర్ మహమ్మద్ బాఘర్ ఘాలిబఫ్ నేతృత్వంలోని బృందం ఈ సంప్రదింపుల్లో పాల్గొంటోంది. ఇరాన్ విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి ఇస్మాయిల్ బఘాయి మాట్లాడుతూ అనేక అంశాలపై అవగాహన కుదిరినట్లు, అయితే ఇంకా కొన్ని కీలక సమస్యలు మిగిలి ఉన్నాయని తెలిపారు. ఇరాన్ ప్రధాన దృష్టి యుద్ధ ముగింపు (లెబనాన్‌తో సహా) వైపే ఉందని, ప్రస్తుతం అణు అంశాలను చర్చించడం లేదని స్పష్టం చేశారు. యుద్ధం పూర్తిగా ముగిస్తే 60 రోజుల వ్యవధిలో అణు సంబంధిత చర్చలు ప్రారంభించవచ్చని సంకేతాలిచ్చారు. ఖతార్ మధ్యవర్తిత్వం ఈ చర్చలకు కీలకమవుతోంది. లెబనాన్‌పైనా దాడులు జరగకుండా ఒప్పందం చేసుకునే అవకాశం ఉంది. ఈ తరుణంలో అమెరికా 33 మిసైల్ సైట్లలో దాదాపు 30ను తిరిగి కార్యకలాపాలు ప్రారంభించింది. దేశవ్యాప్తంగా 70 శాతం మొబైల్ మిసైల్ లాంచర్లను మోహరించింది. ఇది ఇరాన్ ఎదురుదాడి సామర్థ్యాన్ని ఇప్పటికీ కాపాడుకోవాలన్న సంకల్పాన్ని ప్రతిబింబిస్తోంది.

# చంద్రబాబు నాయకత్వం లో ఆంధ్రప్రదేశ్ సుభిక్షం

**రెండవ రోజు కొనసాగిన డిజిటల్ మహానాడు కార్యక్రమం**
**మహానాడు లో ఎన్టీఆర్ జయంతి వేడుకలు**
**టీడీపీ యువ నాయకులు ఎన్. రాకేష్ రెడ్డి**

మంత్రాలయం మంత్రాలయం , మే 28,(శ్రీచక్ర) : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వం లో ఆంధ్రప్రదేశ్ సుభిక్షంగా ఉందని మంత్రాలయం టీడీపీ యువ నాయకులు ఎన్. రాకేష్ రెడ్డి అన్నారు. గురువారం మంత్రాలయం లోని రివరిన్ కళ్యాణ మండపంలో రెండవ రోజు కొనసాగిన డిజిటల్ మహానాడు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మహానాడు కార్యక్రమంలో భాగంగా తెదేపా పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు జయంతి ని పురస్కరించుకుని ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి , కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ? తెలుగుదేశం పార్టీ ఎప్పటికప్పుడు అధునాతన సాంకేతికతను సామాన్య ప్రజలకు సైతం చేరువ చేస్తూ, సమాజ ప్రయోజనాల కోసం నిరంతరం వినూత్న కార్యక్రమాలను అమలు చేస్తోందని కొనియాడారు. ?మహానాడు వేదికగా పార్టీ భవిష్యత్ కార్యాచరణ, రాష్ట్ర సమగ్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమ పథకాలపై కీలకమైన చర్చలు జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. సాంకేతికతను జోడించి పార్టీ శ్రేణులను ఒకే తాటిపైకి తెచ్చిన ఈ ప్రయోగం రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతానికి ఎంతో దోహదపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రత్యేక డిజిటల్ స్క్రీన్ ప్రసార కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షులు ఎస్‌ఎం గోపాల్ రెడ్డి, మంత్రాలయం పట్టణ అధ్యక్షులు వరదరాజు , రైతు సంఘం నాయకులు చావిడి వెంకటేష్ , ఎల్లెల్సీ నీటి వైస్ చైర్మన్ మాలపల్లి చంద్ర , మంచాల సొసైటీ డైరెక్టర్ చాపల నాగేష్ , మాజీ జెడ్పీటీసీ లక్ష్మయ్య , క్లస్టర్ ఇన్చార్జ్ బెస్త పవన్ కుమార్ , వగరూర్ గోపాల్ , ఎంపిటిసి నెక్కి వెంకటేష్ , వగరూర్ పవన్ కుమార్ , మద్రి రాఘవేంద్ర , టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ?



# వర్షాలు తక్కువగా ఉండడంతో ఖరీఫ్ సీజన్లో ఎక్కువగా నీటి లభ్యత లేని పంటలను సాగు చేసుకోండి,



ఎమ్మిగనూరు, మే, 28( శ్రీ చక్ర) :-వ్యవసాయంలో ఆధునిక సాంకేతికతను వినియోగించి రైతులు అధిక దిగుబడులు సాధించాలని ఎమ్మెల్యే బి.వి. జయ నాగేశ్వర రెడ్డి పిలుపునిచ్చారు. ఎల్‌నినో వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రాబోవు సాగు సీజన్‌లో తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశాలు ఉన్న నేపథ్యంలో, మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల సాగు విధానాలను మార్చుకోవాలని రైతులకు సూచించారు. నేలలో తేమ నిల్వ ఉండేలా మల్చింగ్ పద్ధతులు అవలంబించడం, కాజు సాగులో సరైన నీటి యాజమాన్యాన్ని పాటించడం ద్వారా అధిక దిగుబడులు మెరుగుపడతాయని తెలిపారు. అలాగే వ్యవసాయ శాఖ అధికారులు, కేవీకే (ఐఎఐ) శాస్త్రవేత్తల సూచనలను రైతులు తప్పనిసరిగా పాటించాలని కోరారు. నెలలో తగినంత తేమ లభించకపోతే ఎండను తట్టుకునే పంటలను ఎంపిక చేసుకోవాలని, పంటల పరిరక్షణ కోసం సమయానుకూల చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వాతావరణ మార్పులను దృష్టిలో ఉంచుకుని వ్యవసాయంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడం ద్వారా రైతులు ఆర్థికంగా బలపడతారని చెప్పారు. తక్కువ నీటితో పెరిగే చిరుధాన్యాలు, పప్పుధాన్యాలు వంటి పంటలను ప్రోత్సహిస్తూ, వాతావరణ మార్పులను తట్టుకునే విధంగా పీఎండీఎస్, ఆల్ఫా మూన్ వంటి సాగు పద్ధతులను అనుసరించాలని సూచించారు. అదేవిధంగా కృత్రిమ మేధస్సు (ఎఐ) ఆధారిత వ్యవసాయ సేవలు, రైతులకు మార్గదర్శకంగా ఉండే 'ఫార్మర్‌చాట్' మొబైల్ యాప్‌ను రైతులు వినియోగించుకోవాలని కోరారు.

# సంతవేలూరు ఎస్ సి కాలనీ నీటి సమస్య తీర్చాలి

**1100 కు ఫోన్ చేసి విజ్ఞప్తి చేసిన డీవీఎంసీ మెంబెర్ గుత్తి త్యాగరాజు**

వరదయ్యపాలెం, మే 28(శ్రీ చక్ర)సంతవేలూరు పంచాయతీ పరిధిలోని ఎస్సీ కాలనీలో నెలకొన్న త్రాగునీటి సమస్య పరిష్కారం కోసం డీవీఎంసీ సభ్యుడు గుత్తి త్యాగరాజు 1100 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా ఫిర్యాదు నమోదు చేయడం ప్రజా సమస్యలపై బాధ్యతాయుత వైఖరికి నిదర్శనంగా నిలిచింది. గ్రామీణ ప్రాంతాల్లో త్రాగునీటి సమస్యలు ప్రజల జీవన విధానాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తున్న వేళ, సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు టెక్నాలజీ ఆధారిత సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి అని ఆయన సూచించారు. బక్రీద్ సెలవుదినం అయినప్పటికీ ప్రజల సమస్యలను స్వీకరించడం ప్రభుత్వ ప్రజా సంకల్పాన్ని ప్రతిబింబిస్తోందని గుత్తి త్యాగరాజు తెలిపారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా, ఇంటి వద్ద నుంచే తమ సమస్యలను ప్రభుత్వానికి తెలియజేసే విధంగా 1100 టోల్ ఫ్రీ సేవ అందుబాటులో ఉండటం గ్రామీణ ప్రజలకు ఎంతో ఉపయోగకరమని అన్నారు. ముఖ్యమంత్రి నారా. చంద్రబాబు నాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తూ 1100 వంటి



ప్రజా సేవా వ్యవస్థను బలోపేతం చేయడం శుభ పరిణామమని ఆయన అభిప్రాయపడ్డారు. త్రాగునీరు, విద్యుత్, పారిశుధ్యం, రహదారులు వంటి ప్రాథమిక సమస్యల పరిష్కారంలో ప్రజలు చురుకుగా పాల్గొని అధికారులకు సమాచారం అందిస్తే వేగంగా పరిష్కారాలు లభిస్తాయని చెప్పారు. ప్రజా సమస్యలపై స్పందించే పాలన, ప్రజలకు అందుబాటులో ఉండే పరిపాలన వ్యవస్థే నిజమైన సుశాసనానికి నిదర్శనమని, గ్రామ స్థాయి సమస్యల పరిష్కారంలో ప్రజలు ? అధికారులు ? ప్రజాప్రతినిధులు సమన్వయంతో ముందుకు రావాల్సిన అవసరం ఉందని గుత్తి త్యాగరాజు సూచించారు.

# దళితుల సామాజిక న్యాయానికి అసలైన బ్రాండ్ అంబాసిడర్ తెలుగుదేశం: డీవీఎంసీ మెంబెర్ అయ్యప్ప



కేవీబీపురం, మే 28(శ్రీచక్ర): కార్పొరేట్ చదువులు, సీసీ రోడ్లు , డబ్ల్యూ బిఎం రోడ్ల నిర్మాణం.. దళితవాడల రూపురేఖలు మార్చింది చంద్రబాబు నాయుడే అని శ్రీకాళహస్తి డీవీఎంసీ మెంబెర్ అయ్యప్ప అన్నారు. ఎన్టీఆర్ నాటిన టిడిపి మొక్కను చంద్రబాబు టిడిపి మహావృక్షం చేశారు: సత్యవేడు నియోజకవర్గం గౌరవ శాసన సభ్యులు ఆదేశానుసారం కె.వి బి పురం మండలం, పెరిందేశం గ్రామంలో నందమూరి తారక రామారావు గారి 103వ జయంతి వేడుకలు జరుపుకున్న సందర్భంగా తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు తలారి అయ్యప్ప సంచలన ప్రసంగం చేశారుపార్టీ సిద్ధాంతం – సామాజిక న్యాయం స్థాపన లక్ష్యం: "పేదవాడికి కూడు, గుడ్డ, నీడ" అనే కనీస అవసరాల సాధనే ధ్యేయంగా తెలుగుదేశం పార్టీ స్థాపించబడింది. కట్టుబాటు : సామాజిక న్యాయానికి నిజాయితీగా కట్టుబడి పనిచేస్తున్న ఏకైక రాజకీయ పార్టీ టీడీపీ మాత్రమే. నాయకత్వ పటిమ : నాడు నందమూరి తారకరామారావు (ఎన్టీఆర్) గారు నాటిన 'టీడీపీ' అనే మొక్కను, నేడు నారా చంద్రబాబు నాయుడు మహావృక్షంగా తీర్చిదిద్దారు. 2. దళిత సంక్షేమం – రాజకీయ, సామాజిక అభివృద్ధి ఉన్నత పదవులు : దళితులకు కీలకమైన రాజకీయ, పరిపాలనా పదవులు కల్పించి, వారిని సమాజంలో ఉన్నత స్థానాల్లో నిలబెట్టిన ఘనత చంద్రబాబు నాయుడు గారికే దక్కుతుంది. జస్టిస్ పున్నయ్య కమిటీ : దళితుల స్థితిగతులను మెరుగుపర్చేందుకు జస్టిస్ పున్నయ్య కమిటీని ఏర్పాటు చేసి, ఆ కమిటీ ఇచ్చిన కీలక సూచనలను చంద్రబాబు ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేసింది. ఎస్సీ కమిషన్ : రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా ప్రత్యేకంగా ఎస్సీ కమిషన్‌ను ఏర్పాటు చేసి, దళితుల హక్కుల పరిరక్షణకు గట్టి చర్యలు తీసుకున్నారు. 3. విద్యా, మౌలిక వసతుల కల్పన వసతి గృహాల నిర్మాణ : దళిత విద్యార్థుల కోసం 29 ఎస్సీ హాస్టళ్ల నిర్మాణంతో పాటు, వాటిలో మౌలిక వసతుల అభివృద్ధికి భారీగా నిధులు కేటాయించారు. కార్పొరేట్ ఓ విదేశీ విద్య: టీడీపీ అధికారంలో ఉన్న ప్రతిసారీ దళిత విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యతో పాటు, విదేశాల్లో చదువుకునేందుకు 'విదేశీ విద్యా' అవకాశాలను కల్పించింది. దళితవాడల అభివృద్ధి: దళితవాడల్లో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టి మౌలిక వసతులను ఎంతగానో అభివృద్ధి చేశారు. 4. ప్రస్తుత పరిస్థితి – దళిత సోదరులకు పిలుపు, వైసీపీ పాలనపై విమర్శ : జగన్‌మోహన్ రెడ్డి పాలనలో దళితులపై దమనకాండ, దాడులు నిరంతరాయంగా కొనసాగాయి. ఆలోచించాల్సిన సమయం: ఎవరి పాలనలో దళితులకు నిజమైన అభివృద్ధి, అవకాశాలు, మరియు సమాజంలో గౌరవం లభించాయో ఒకసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలని తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు తలారి అయ్యప్ప గారు గ్రామ ప్రజలకు మరియు పార్టీ కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు . ఈ కార్యక్రమంలో ఎక్స్ ఎంపీపీ మనీ, తెలుగుదేశం పార్టీ నాయకులు వి గోవిందయ్య టి నాగరాజు ఎన్ భక్తవత్సలం పి వెంకటేశు , టి సురేష్ ఇంకా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు మరియు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఎన్టీఆర్ గారికి ఘనంగా నివాళులు అర్పించారు.

# తెలుగువారి ఆత్మగౌరవాన్ని చాటి చెప్పిన మహనీయుడు ఎన్టీఆర్

**చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం సుభిక్షంగా ఉంది**
**-రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే తెదేపా శాశ్వతంగా అధికారంలో ఉండాలి**
**--మంత్రాలయం లో రెండవ రోజు కొనసాగిన డిజిటల్ మహానాడు వేడుకలు**
**-టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాసరెడ్డి**




మంత్రాలయం ,మే 28,(శ్రీచక్ర) : తెలుగువారి ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహానేత , టిడిపి పార్టీ వ్యవస్థాపకులు , స్వర్గీయ నందమూరి తారక రామారావు అని టిడిపి రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయంలోని వాసవి కళ్యాణ మండపంలో రెండవ రోజు డిజిటల్ మహనాడు వేడుకల్లో భాగంగా ఎన్టీఆర్ జయంతి ని ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి , కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీ శాశ్వతంగా అధికారంలో ఉండాలని , అందుకోసం టిడిపి నాయకులు కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు పన్నాగ వేంకటేశప్ప స్వామి,చిలకలడోణ యల్లారెడ్డి, మాధవరం అమర్నాథ్ రెడ్డి, క్రిష్ణా మోహన్ రెడ్డి,విజయరామిరెడ్డి, మధుసూదన్ రెడ్డి,నర్సారెడ్డి,వట్టేప్ప నరసింహులు,వగరూరు అబ్దుల్ సాబ్,లక్ష్మారి రామయ్య,మాలపల్లి భీమన్న ఆచారి, తిక్కస్వామి గౌడ్,సుగూరు ఈరన్న, సుజ్ఞాన్నాం , యస్ సి సెల్ నాయకులు యోబు,రవి, భీమన్న, హనుమంతు,సాయి, బసవరాజు తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో బక్రీద్ వేడుకలు



మంత్రాలయం, మే28, (శ్రీచక్ర): త్యాగానికి ప్రతీక ఈదుల్ జుహ (బక్రీద్) పండుగ ను ముస్లిం సోదరులు గురువారం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మంత్రాలయం లో జామియా మసీదు నుండి మాధవరం రోడ్డు లో ఉన్న ఈద్గ వరకు ముస్లిం సోదరులు ర్యాలీ గా వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అక్కడ జామియా మసీదు పేష్ ఇమాం ఖాజాబందేనవాజ్ బక్రీద్ యొక్క విసిష్ట గురించి ప్రసంగించి , నమాజ్ చేశారు. అనంతరం ఒకరినొకరు ఈద్ ముబారక్ అంటు ఆలింగనం చేసుకున్నారు. చిన్నారులు సైతం ఆలింగనం చేసుకున్నారు. అక్కడి కి వచ్చిన వారికి దాన ధర్మాలు చేశారు. దీంతో పండుగ వాతావరణం నెలకొంది. అలాగే మండలంలోని మాలపల్లి, సుంకేశ్వరి, తుంగభద్ర, రాంపురం, సింగరాజనహళ్లి,మాధవరం,వగరూరు, సూగురు, తిమ్మాపురం, తదితర గ్రామాల్లో బక్రీద్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.

## వరదయ్యపాళ్యం మండలం,పెద్దపాండురు గ్రామ వాస్తవ్యులు నెమళ్ళపూడి సురేష్ రెడ్డి ద్వితీయ కుమార్తె రోహిణి రిసెప్షన్ కు హాజరైన సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం



వరదయ్యపాలెం మే 28(శ్రీ చక్ర) నాగలాపురం మండలం, శ్రీవారి కళ్యాణ మండపము నందు జరిగిన నెమళ్ళపూడి సురేష్ రెడ్డి ద్వితీయ కుమార్తె రోహిణి రిసెప్షన్ కార్యక్రమానికి సత్యవేడు నియోజకవర్గ శాసనసభ్యులు కోనేటి ఆదిమూలం వధూవరులను ఆశీర్వదించారు

# బడుగు, బలహీన, పేద వర్గాల అభ్యున్నతికి స్వర్గీయ ఎన్టీఆర్ చేసిన సేవలు చిరస్మరణీయం :జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి

## తెలుగువారి ఆత్మ అభిమానం కాపాడిన ఎన్టీఆర్ ఆదోని శాసనసభ్యులు పార్థసారధి

కర్నూలు , మే 28 (శ్రీచక్ర): బడుగు, బలహీన, పేద వర్గాల అభ్యున్నతికి స్వర్గీయ ఎన్టీఆర్ చేసిన సేవలు చిరస్మరణీయం అని, వారిని ఆదర్శంగా తీసుకొని సమాజానికి సేవ చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి పేర్కొన్నారు. గురువారం ఉదయం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 103వ జన్మదిన వేడుకలు రాష్ట్ర ప్రభుత్వం తరఫున నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి జ్యోతి ప్రజ్వలన గావించి ఎన్ టి రామారావు చిత్రపటానికి పూలమాల సమర్పించి జన్మదిన వేడుకలు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి మాట్లాడుతూ...× విశ్వవిఖ్యాత నటసార్వభౌమ నందమూరి తారక రామారావు కృష్ణాజిల్లా నిమ్మకూరు లో సాధారణ కుటుంబంలో 1923 మే 28 న జన్మించారని తెలిపారు.నట జీవితం ప్రఖ్యాతిగాంచిందని , 1949లో మనదేశం సినిమా తో సినీ జీవితం ప్రారంభించారని , స్త్రీ పాత్రలు కూడా వేశారని , దాదాపు 300 సినిమాలలో నటించారని , దర్శకునిగా , నిర్మాతగా రాణించారని , నర్తనశాల సినిమా కొరకు 40 సంవత్సరముల వయసులో కూచిపూడి నాట్యం నేర్చుకున్నారని తెలిపారు. ఇది ఆయన అకుంఠిత దీక్షకు నిదర్శనమని తెలిపారు. రాజకీయ జీవితం 1982లో మొదలుపెట్టి 75 వేల కిలోమీటర్లు చైతన్య రథంలో సమైక్య ఆంధ్ర రాష్ట్రమంతా పర్యటనలు చేశారని తెలిపారు.ఈ పర్యటనలలో రోడ్డు పక్కనే చెట్ల క్రింద విశ్రాంతి తీసుకోవడం , భోజనం చేయడం చేశారని ఆ విధంగా రాష్ట్ర ప్రజలకు దగ్గరయి మనసు దోచుకున్నారు. 1983 ఎన్నికలలో అఖండ విజయం సాధించి తద్వారా ప్రభుత్వాన్ని స్థాపించి ప్రజలకు మంచి ప్రయోజనాలు కల్పించారని అందులో రెండు రూపాయలకే కిలో బియ్యం పథకం,ఆడపిల్లలకు తండ్రి ఆస్తిలో సమాన హక్కు , మండల వ్యవస్థ తీసుకుని వచ్చి ప్రజల వద్దకే పాలన తెచ్చారని తెలిపారు. మూడుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేసి ఎన్నో కార్యక్రమాలు ప్రజల కొరకు చేశారని తెలిపారు.మద్యపాన నిషేధాన్ని తీసుకొని వచ్చారని , పేదల కొరకు ఇండో అమెరికా క్యాన్సర్ ఆసుపత్రి ఏర్పాటు , పేదలకు ఇల్లు , చౌకగా జనతా వస్త్రాలు , పెన్షన్ మొదలగు సౌకర్యాలు కల్పించారని తెలియజేశారు. ఎన్టీఆర్ సేవలకు గుర్తుగా హైదరాబాదులో ఎన్టీఆర్ గార్డెన్ గా పేరు పెట్టడం జరిగిందని అలాగే నవ్యాంధ్రప్రదేశ్ లో ఒక జిల్లాకు ఎన్టీఆర్ జిల్లాగా నామకరణం చేయడం జరిగిందని తెలిపారు.ఎన్టీఆర్ ప్రజల కు చేసిన సేవలను మనమందరం ఆదర్శంగా తీసుకొని తమను తాము అభివృద్ధి చేసుకొని ప్రజాసేవకు అంకితం కావాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆదోని శాసనసభ్యులు పార్థసారధి ప్రత్యేక అతిథిగా ఉపన్యాసం చేస్తూ నందమూరి తారకరామారావు తెలుగువారి ఆత్మాభిమానాన్ని కాపాడిన వ్యక్తి అని తెలిపారు. నందమూరి తారక రామారావు ఆంధ్రప్రదేశ్ కు మరియు దక్షిణ భారతదేశానికి సుపరిచితులైన ఆదర్శ మూర్తి అని తెలిపారు. పద్మశ్రీ, డాక్టర్, విశ్వవిఖ్యాత నటసార్వభౌమ బిరుదులు సాధించిన వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. ప్రజాసేవ కొరకే రాజకీయాలలోకి ఎన్టీఆర్ వచ్చారని ఆయనను ఆదర్శంగా తీసుకొని ఎంతోమంది నటులు రాజకీయాల్లోకి వచ్చి ప్రజాసేవ చేస్తూ ఉన్నారని , ఈ మధ్య తమిళనాడులో కళాకారుడు విజయ్ ముఖ్యమంత్రి కావడం జరిగింది అని తెలియజేశారు. ఎన్టీఆర్ చైతన్య రథంలో 9 నెలలు ఆంధ్రప్రదేశ్లో నిర్విరామంగా ప్రయాణించి ప్రజలను చైతన్యపరిచి ఎన్నికల్లో



విజయం సాధించి ఆంధ్రప్రదేశ్ కు ముఖ్యమంత్రి అయ్యారని ఈ విధంగా తన పోరాటాన్ని కొనసాగించి మూడుసార్లు ముఖ్యమంత్రి అయ్యారని సరికొత్త పథకాలు పెట్టి ప్రజల మన్నలను పొందారని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 100 దేశాలలో తెలుగు ప్రజలు ఎన్టీఆర్ జయంతి వేడుకలు జరుపుకుంటున్న విషయం మనం గమనిస్తున్నామని తెలిపారు. తెలుగువారి ఆత్మ అభిమానం కాపాడారని ఆ విషయములో తగ్గకుండా రాజకీయం చేశారని తెలిపారు ఎన్టీఆర్ అడుగుజాడలలో ప్రస్తుతం ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , బాలకృష్ణ , నారా లోకేష్ , పురందేశ్వరి మొదలగువారు రాజకీయాల్లో ఉండి ప్రజలకు సేవ చేస్తున్నారని తెలిపారు. ఎన్టీఆర్ ప్రజలకు ఉపయోగపడే విప్లవాత్మక పథకాలు ఎన్నిటినో తీసుకుని వచ్చారని మహిళలకు ఆస్తిలో హక్కు, పేదలకు గృహాలు , రెండు రూపాయలకే కిలో బియ్యం లాంటి సంక్షేమ పథకాలు , ప్రజల ఆరోగ్యం కొరకు ఆసుపత్రులు ఇందులో ఉన్నవని తెలిపారు. జిల్లా ప్రజలందరికీ ఉపయోగపడే భవనం మనం ఇప్పుడు ఉన్న కలెక్టర్ కార్యాలయ ప్రాంగణము 1983 లో ఎన్ టి రామారావు చే ప్రారంభించబడిందని తెలిపారు.కావున ఎన్టీఆర్ ను ఆదర్శంగా తీసుకొని ప్రజలకు సేవ చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి టీజీవి కళాక్షేత్రం అధ్యక్షులు నంది అవార్డు గ్రహీత పత్తి ఓబులయ్య మాట్లాడుతూ దేశభాషలందు తెలుగు లెస్స అన్న కృష్ణదేవరాయల మాటలకు నిలువుటదంగా ఎన్టీఆర్ నిలిచారని తెలిపారు. 1986 జనవరి 1న తాను ( పత్తి ఓబులయ్య ) రచించిన " తెలుగు భోజుడు " పుస్తకాన్ని ఎన్టీఆర్ చే ఆవిష్కరింపబడి ఆయన మన్నలను పొందిందని ఎన్టీఆర్ తో తనకున్న అనుభవాన్ని తెలిపారు. అప్పటి తమిళనాడు ముఖ్యమంత్రి ఎంజీఆర్ తో కలిసి తెలుగంగ ప్రాజెక్టును ప్రారంభించి కర్నూలు నుండి నెల్లూరు వరకు తెలుగు ప్రజలకు త్రాగునీరు , సాగునీరు అందించి పొలాలను సస్యశ్యామలం చేశారని తెలియజేశారు. ×ఈ సందర్భంగా ప్రస్తుతం కెసి కెనాల్ , రైతు బజారు ను శుభ్రపరచడం మరియు సి - క్యాంప్ సెంటర్ లో ట్రాఫిక్ ను నియంత్రణ చేయడంలో కృషిచేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి కి ధన్యవాదాలు అభినందనలు తెలియజేశారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి సెట్కూర్ సీఈవో వేణుగోపాల్ మాట్లాడుతూ ఎన్టీఆర్ 1923 సంవత్సరం మే 28న జన్మించారని





, సాధారణ కుటుంబంలో జన్మించి ఆయన విశ్వవిఖ్యాత నటసార్వభౌమ గా మారి సమైఖ్య ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి గా ప్రజలకు గణనీయమైన సేవలు అందించారని ఎన్టీఆర్ ఉద్యోగం, సినీ , రాజకీయ జీవన ఘటనలను విపులంగా తెలిపారు. ఎన్టీఆర్ ను స్ఫూర్తిగా తీసుకొని చిన్నప్పటినుండి రంగస్థలానికి అనుబంధం ఏర్పడి నాటకాలు వేసే వాడిని అని నాటక రంగానికి సినిమా రంగానికి గల తేడాను డీఈవో నాగరాజు రాగయుక్తంగా ఈ సందర్భంగా వివరించారు.తెలుగువారి ఆత్మభిమానానికి చిహ్నంగా , శక్తి గా ఎన్టీఆర్ నిలిచారని , కోట్లాది తెలుగు ప్రజల స్వాభిమానం కొరకు పోరాటం చేశారని వారి స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని రీజనల్ టూరిజం అధికారి లక్ష్మీనారాయణ తెలియజేశారు. రామునిగా , కృష్ణునిగా పాత్రలు పోషించిన ఎన్టీఆర్ ప్రజల మనసులో ఇప్పటి ఉన్నారని, 1982 లో కొత్త పార్టీ పెట్టి ముఖ్యమంత్రి అయ్యి అప్పుడు ఆయన ఏర్పాటు చేసిన మండల వ్యవస్థ , రెండు రూపాయల కిలో బియ్యం ఇప్పటికి కొనసాగుతున్నాయని అందుకే ఇప్పటికి ఆయనను గుర్తు చేసుకుంటున్నామని కర్నూలు ఆర్డిఓ సందీప్ కుమార్ తెలియజేశారు. మెప్మా పీడీ శ్రీనివాసులు మాట్లాడుతూ ఎన్టీఆర్ గొప్ప సంఘసంస్కర్త అని రాజకీయాలకు అతీతంగా ప్రజలకు సేవ చేశారని దక్షిణ భారతదేశంలో ఎన్టీఆర్ ని దేవునిగా చూస్తారని , 1982లో పార్టీ పెట్టి ముఖ్యమంత్రి అయ్యారని కళాకారులందరూ ఎన్టీఆర్ ని గౌరవిస్తారని తెలిపారు.ఈ సందర్భంగా " దానవీరశూరకర్ణ " సినిమా లోని ఏకపాత్రాభినయం మరియు సంఘటనలు వివరించారు. ఈ కార్యక్రమంలో అహమ్మద్ మియా పాడిన పద్యాలు,గజల్స్ , ప్రభుత్వ శారద సంగీత కళాశాల విద్యార్థులు , సిద్దేంద్ర నాట్య మందిరం వారు చేసిన కూచిపూడి, భరతనాట్య నృత్య రూపకాలు ఆహుతులను అలరించాయి. వీరిని అతిథులు మెమొంటోలు ఇచ్చి సత్కరించార. ఈ కార్యక్రమానికి టి. జి. వి. కళాక్షేత్రం అధ్యక్షులు పత్తి ఓబుళయ్య , ఎక్సైజ్ సూపరింటెంట్ సుధీర్ బాబు , సీఈవో సెట్కూర్ వేణుగోపాల్, రీజనల్ టూరిజం అధికారి లక్ష్మీనారాయణ , డీఈవో నాగరాజు ,ఎస్ఎస్ఏ ఏపీసి లోకరాజు,ఆర్డిఓ సందీప్ కుమార్, ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ దీప్తి,ఎన్.హెచ్ ఎస్డిసి సునీత బాయి,డిపిఓ భాస్కర్ , మెప్మా పీడీ శ్రీనివాసులు, తాహసీల్దారులు రమేష్, రవి,వెంకటేష్ నాయక్, సి.పి.ఓ. ఆఫీస్ స్టాటిస్టికల్ ఆఫీసర్ వెంకటరమణ మొదలగు అధికారులు హాజరు అయ్యారు.

# ఆళ్లగడ్డలో ఈనెల 29న ప్రజా సమస్యల పరిష్కార వేదిక

"వన్ మంత్ - ఫోర్ విజిట్"లో భాగంగా ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమం




నంద్యాల, మే 28 (శ్రీచక్ర): వన్ మంత్ - ఫోర్ విజిట్" కార్యక్రమంలో భాగంగా ఈనెల 29వ తేదీ ఆళ్లగడ్డ నియోజకవర్గంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆళ్లగడ్డ పట్టణంలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియతో కలిసి ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు హాజరై ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతారని కలెక్టర్ వివరించారు. నియోజకవర్గ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# రెండేళ్లలో ఊహించని అభివృద్ధి చేశాం

## కర్నూలును పారిశ్రామికంగా ముందుకు తీసుకెళుతున్నాం

## రెండవ రోజు మహానాడులో మంత్రి టీజీ భరత్ గుప్తా




కర్నూలు , మే 28 (శ్రీచక్ర): తమ ప్రభుత్వం ఏర్పడిన ఈ రెండేళ్లలో రాష్ట్రంలో ఊహించని విధంగా అభివృద్ధి చేశామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ గుప్తా అన్నారు. గురువారం రెండవ రోజు నగరంలోని వివిధ క్లస్టర్లలో జరిగిన మహానాడు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ దేశం గర్వించదగ్గ నాయకుడు అన్నారు. ఆయన అమలు చేసిన పథకాలు దేశానికే ఆదర్శవంతంగా నిలిచాయన్నారు. తెలుగు జాతి ఎన్టీఆర్‌ను ఎన్నటికి మర్చిపోదని కొనియాడారు. ఇక ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగిస్తూ సీఎం చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని పరిపాలిస్తున్నారన్నారు. తమ ప్రభుత్వంలో పేదలకు అన్నివిధాలా అండగా ఉంటున్నామన్నారు. పింఛన్ల పంపిణీ, తల్లికివందనం పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేకూర్చుతాయన్నారు. అన్న క్యాంటిన్ ద్వారా పేదల కడుపు నింపుతున్నట్లు తెలిపారు.కర్నూలు అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నట్లు మంత్రి టీజీ భరత్ గుప్తా తెలిపారు. మునుపెన్నడూ లేనివిధంగా ఓర్వకల్లుకు భారీగా పరిశ్రమలు తీసుకొస్తున్నట్లు చెప్పారు. రూ.50 వేల కోట్ల పెట్టుబడులు తీసుకురావడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు ఆయన తెలిపారు. పేదలకు ఎంతో ఉపయోగపడే కర్నూలు ప్రభుత్వాసుపత్రిని కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నానన్నారు. కర్నూలును స్మార్ట్ చేసేందుకు అహర్నిశలు కష్టపడుతున్నానన్నారు. నగరంలో ఇప్పటివరకు 850పైగా కొత్త విద్యుత్ స్తంభాలు అమర్చినట్లు చెప్పారు. 40కి పైగా ట్రాన్స్‌ఫార్మర్లను అమర్చామన్నారు. సమస్య ఉందని తెలిసిన వెంటనే పరిష్కరిస్తున్నామన్నారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి వైసీపీ నేతలు తట్టుకోలేకపోతున్నారన్నారు. గతంలో తక్కువ మంది ఎమ్మెల్యేలు ఉన్నప్పటికీ చంద్రబాబు నాయుడు అసెంబ్లీకి హాజరై ప్రజా సమస్యలపై పోరాడినట్లు తెలిపారు. ఇప్పుడు ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తానని వై.ఎస్ జగన్ చెబుతున్నారన్నారు. గత ప్రభుత్వ పాలన అరాచకంగా సాగిందని, ప్రజలు మెచ్చేవిధంగా తమ ప్రభుత్వ పాలన సాగుతోందన్నారు. పుట్టినరోజులకు సేవా కార్యక్రమాలు చేసే సంస్కృతి తమదైతే.. రోడ్లపై ఫ్లెక్సీలకు పొట్టేళ్ల రక్తం చిందించేది వైసీపీ నైజం అన్నారు. వైసీపీ విధానాలు ప్రజలందరికీ అర్థమవుతున్నాయన్నారు.

## ఎన్టీఆర్ చిత్రపటానికి ఘన నివాళులు అర్పించినసదరన్ రీజియన్ హోంగార్డు కమాండెంట్ యం. మహేష్ కుమార్



కర్నూలు, మే 28 (శ్రీచక్ర): మహానాయకుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా గురువారం కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా నివాళు లర్పించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం మే 28వ తేదీని రాష్ట్ర ఉత్సవంగా నిర్వహించాలని నిర్ణయించిన నేపథ్యంలో, కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో సదరన్ రీజియన్ హోంగార్డు కమాండెంట్ శ్రీ యం. మహేష్ కుమార్ గారు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు.ఈ సంధర్భంగా సదరన్ రీజియన్ హోంగార్డు కమాండెంట్ యం. మహేష్ కుమార్ మాట్లాడుతూ తెలుగు ప్రజల గౌరవాన్ని ప్రపంచ స్థాయికి తీసుకెళ్లిన మహానాయకుడు ఎన్టీఆర్ ప్రజాహిత పరిపాలనకు ప్రతీక అని పేర్కొన్నారు. ప్రజలకు అందించిన సేవలు, ఆయన పరిపాలనా దక్షత, తెలుగు సమాజానికి చేసిన విశిష్ట సేవలను ఈ సందర్భంగా గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో హోంగార్డు డిఎస్పీ ప్రసాద్, ఆర్ ఐలు నారాయణ, పోతల రాజు, ఆర్ ఎస్సైలు , ఎఆర్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.


# ప్రాధాన్యత క్రమంలో మౌలిక వసతులు

## రూ.1.17 కోట్ల అభివృద్ధి పనులకు మంత్రి టీ.జీ. భరత్ శంకుస్థాపన



కర్నూలు , మే 28 (శ్రీచక్ర): నగరాన్ని స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రాధాన్యత క్రమంలో మౌలిక వసతుల పనులను చేపడుతున్నట్లు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీ.జీ. భరత్ గుప్తా అన్నారు. గురువారం నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసుతో కలిసి వివిధ వార్డుల్లో రూ. 1.17 కోట్ల అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపనలు చేశారు. 22, 23, 24, 25వ వార్డుల్లో రూ.35.40 లక్షలతో సీసీ రోడ్లు, హెచ్‌డీపీఈ పైప్‌లైన్లు, కమ్యూనిటీ టాయిలెట్ల మరమ్మతు పనులకు శంకుస్థాపన చేశారు. 42, 43, 45, 46వ వార్డుల్లో రూ.65.25 లక్షలతో సీసీ రోడ్లు, సీసీ డ్రెన్లు, పార్కు అభివృద్ధి, పైప్‌లైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. 47, 48, 50, 52వ వార్డుల్లో రూ.16.99 లక్షలతో కమ్యూనిటీ టాయిలెట్ల మరమ్మతులు, డ్రెన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నగరాన్ని స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దటమే తమ లక్ష్యమని, ఆ దిశగానే అడుగులు వేస్తున్నామని పేర్కొన్నారు. నగరంలోని ఆరు పార్కుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి, అన్ని హంగులతో తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. ప్రతి పార్కులో వాకింగ్ ట్రాక్, గ్రీనరీతో పాటు ప్రజలకు అవసరమైన కనీస సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో త్వరలోనే పెద్దఎత్తున డ్రైనేజీ కాలువల నిర్మాణ పనులు చేపడతామన్నారు. గత రెండు రోజుల్లో దాదాపు రూ.3 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశామని, నెల రోజుల్లోపు అన్ని పనులను నాణ్యతతో పూర్తి చేసేలా అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు.

# జీలుగుమిల్లిలో ఘనంగా రెండవ రోజు మహానాడు సంబరాలు




జీలుగుమిల్లి మే 28 (శ్రీ చక్ర)స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు గారి గారి 103వ జయంతిని పురస్కరించుకుని జీలుగుమిల్లి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించిన మహానాడు కార్యక్రమంలో పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ, తెలుగు జాతి గౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహానేత ఎన్టీఆర్ అని కొనియాడారు. పేద ప్రజల సంక్షేమం, సామాజిక న్యాయం, స్వాభిమానం కోసం ఆయన చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. రాజకీయాల్లో విలువలు, ప్రజల పట్ల నిబద్ధత, సేవా భావం ఎలా ఉండాలో ఎన్టీఆర్ తన జీవితంతో నిరూపించారని పేర్కొన్నారు.తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన ఎన్టీఆర్ ఆశయాలను నేటి తరాలు స్ఫూర్తిగా తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచాయని తెలిపారు. ప్రజా సేవే పరమావధిగా భావించి రాజకీయాలను ప్రజలకు అంకితం చేసిన మహానాయకుడు ఎన్టీఆర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాస్, నియోజకవర్గ పరిశీలకులు కోళ్ల నాగేశ్వరరావు, పోలవరం ఎస్టీ సెల్ అధ్యక్షుడు చాపా రవి, మండల అధ్యక్షులు సుంకవల్లి సాయి, సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆదర్శ నాయకులు అన్న ఎన్.టీ రామారావు,ఎన్టీఆర్ జయంతి వేడుకల్లో తెలుగు తమ్ముళ్లతో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం



వరదయ్యపాలెం మే 28(శ్రీ చక్ర)నారాయణవనం, పిచ్చాటూరులలో ఘనంగా అన్న జయంతి వేడుకలుఆదర్శ నాయకులు.. యుగ పురుషుడు.. ఆంధ్ర ప్రజల అభిమాన అన్న.. దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారకరామా రావు అని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కొనియాడారు. గురువారం ఎన్టీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని నారాయణవనం పిచ్చాటూరు లలో జరిగిన ఎన్టీఆర్ జయంతి వేడుకలలో కోనేటి ఆదిమూలం పాల్గొన్నారు. ఈ సందర్భంగా యుగ పురుషుడు నందమూరి తారక రామారావు చిత్రపటానికి ఎమ్మెల్యే ఘనంగా పుష్పాంజలి ఘటించి నివాళు లర్పించారు. అనంతరం జన్మదిన కేక్ కట్ చేసి అందరికీ పంచుతూ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రానికి మూడుసార్లు ముఖ్యమంత్రిగా ఎన్నికై రెండు రూపాయలకే కిలో బియ్యం వంటి వినూత్న సంక్షేమ పథకాలతో ప్రజల మనసులో చిరస్థాయిగా నిలిచారన్నారు. అలాగే సమితి వ్యవస్థను రద్దుచేసి మండలాలను ఏర్పాటు చేశారన్నారు. దీనితోపాటు బ్రిటిష్ కాలం నాటి తాసిల్దారు వ్యవస్థను రద్దు చేసి మండల రెవెన్యూ వ్యవస్థను స్థాపించి ప్రజలకు పాలనను అందుబాటులోకి తీసుకొచ్చిన ఘనత అన్న ఎన్టీఆర్ కే దక్కిందన్నారు. విఏఓ వ్యవస్థను తొలగించి వీఆర్వోలను నియమించారని, సంపూర్ణ మద్యపాన నిషేధం అన్న ఎన్టీఆర్ వల్లే సాధ్యమైందని ఎమ్మెల్యే కొనియాడారు. దీనితోపాటు మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించిన ఘనత నందమూరి తారక రామారావు కే దక్కిందని ఎమ్మెల్యే ఆదిమూలం కీర్తించారు. ఎన్టీఆర్ సినీ రంగంలోనే కాకుండా రాజకీయ రంగంలోనూ రాణించారన్నారు. అంతటి మహోన్నత వ్యక్తి అడుగుజాడల్లో నేటి యువత నడవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీ ఫైనాన్స్ కమిటీ సభ్యులు కోనేటి సుమన్ కుమార్, టిడిపి నాయకులు ఆర్డీ ఏకాంబరం, ఇలంగోవన్ రెడ్డి, తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ జయంతి సందర్భంగాఉపాధి హామీ శ్రామికులకు స్వీట్లు, డ్రింక్ బాటిళ్ల పంపిణీచేసిన శా ప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి



కొయ్యలగూడెం మే 28 ( శ్రీ చక్ర)కోయ్యలగూడెం మండలం కన్నాపురంలో టీడీపీ సీనియర్ నాయకులు గుడవర్తి విద్యాసాగర్ ఆధ్వర్యంలో నందమూరి తారకరామారావు 103వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నాయకులు ఘన నివాళు లు అర్పించారు.సుమారు 400 మంది ఉపాధి హామీ శ్రామికులకు స్వీట్ బాక్స్‌లు, డ్రింక్ బాటిళ్లను పంపిణీ చేశారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి పాల్గొన్నారు.ఎన్టీఆర్ ప్రజలకు చేసిన సేవలు చిరస్మరణీయమని నాయకులు కొనియాడారు. టౌన్ ప్రెసిడెంట్ బొమ్మ రామగంటలయ్య, మాజీ ఏఎంసీ డైరెక్టర్ నాగేష్,మాజీ సర్పంచ్ మడకం వెంకటేశ్వరరావు, ఎంపీటీసీలు కాగితాల గణపతి, షేక్ బాజీ,టౌన్ సెక్రటరీ వినోద్, మాజీ ఎంపీటీసీ చాపల విజయ్ కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ బి. స్వామి,టీడీపీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అన్నాకు మహా చండీయాగం ఆహ్వాన పత్రికను అందజేసిన దేవస్థానం సభ్యులు



మార్కాపురం మే 28 ( శ్రీ చక్ర) మార్కాపురం పట్టణంలోని స్థానిక జవాహర్ నగర్ కాలని లోని అన్నా రాంబాబు గారి స్వగృహం నందు గిద్దలూరు నియోజకవర్గం కంభం పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరిదేవి దేవస్థానం నందు నిర్వహిస్తున్న శ్రీ మహా చండీ యాగం ఆహ్వాన పత్రికను ఆలయ కమిటీ సభ్యులు గిద్దలూరు మాజి శాసనసభ్యులు,మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు కి అందజేయడం జరిగింది.

## ఎన్టీఆర్ కు.ఘన నివాళి అర్పించిన తెలుగుదేశం నాయకులు

మార్కాపురం మే 28 ( శ్రీ చక్ర)మార్కాపురం పట్నంలోని దోర్నాల బస్టాండ్ సెంటర్ నందు గల ఎన్టీఆర్ విగ్రహానికి గురువారం తెలుగుదేశం నాయకులు ఘన నివాళి అర్పించారు అనంతరం మార్కెట్ యార్డ్ చైర్మన్ మాలపాటి వెంకటరెడ్డి మాట్లాడుతూ అన్నా ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ అని ప్రజల పార్టీని ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఇప్పటికీ కొనసాగుతున్నాయని ఆయన అన్నారు ఈ కార్యక్రమం లో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటక సుబ్బారెడ్డి పట్టణ పార్టీ కార్యదర్శి రంగస్వామి, మాజీ వైస్ చైర్మన్ షేక్ షేక్షావలి, టిడిపి రాష్ట్ర నాయకుడు తాళ్లపల్లి వెంకట సత్యనారాయణ తదితరులు పాల్గొని రూ



## పదవ తరగతి 550 మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు



మార్కాపురం మే 28 ( శ్రీ చక్ర)మార్కాపురం నందు పదవ తరగతిలో 550 మార్కులు పైన సాధించిన విద్యార్ధిని విద్యార్థులకు "ప్రతిభా పురస్కారాలు -2026" అందజేయడం జరిగింది. ఇందులో భాగంగా ప్రతి విద్యార్థికి ఒక మొమెంటో , శాలువా, ?1,000/- క్యాష్ ప్రైజ్ , శ్రీశైలం దేవస్థానము - శాలివాహన నత్రము కు సంబంధించిన ఉత్తరీయము, లడ్డు ప్రసాదము లను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎం నాగ తిరుపతయ్య, అఖిల భారత శ్రీశైలం అన్నదాన సత్రం అధ్యక్షుడు శ్రీ చాతరాజు పల్లి మోహన్ రావు , మార్కాపురం పట్టణం శాలివాహన సంఘ కమిటీ అధ్యక్షులు శ్రీ రాజారపు ముని, కార్యదర్శి శ్రీ చాంతరాజు పల్లి ప్రవీణ్, ట్రెజరర్ శ్రీ దందూరి పిచ్చయ్య మరియు కార్యవర్గ సభ్యులు, దాతలు శ్రీ చింతలచెరువు శ్రీనివాసులు - భోజనాలు, శ్రీ దగ్గుపాటి శ్రీనివాసులు - మొమెంటోలు, శ్రీ సాహిత్య సిన్హా - శాలువాలు, శ్రీ రాగులకొల్లు వెంకట సురేష్ - ?4,000/-, శాతరాజు పల్లి సాయి తేజ?5,000/-లను.బహుకరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ చింతలచెరువు శ్రీనివాసులు, మాట్లాడుతూ ప్రశాంతంగా టీవీలు చూడకుండా చదువుకుంటే ఉన్నత స్థానాలు సాధించవచ్చు మంచి అంకితభావంతో ఉంటే ఎంతటి కార్యాన్నైనా అవలీలగా సాధించవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి నరసింహులు, అబ్బూరి అల్లూరయ్య, ఉరియా మాల కొండయ్య, ఇల్లూరి హనుమంతరావు, పోతగంటి ఆదినారాయణ, రాజార పు రామస్వామి, దగ్గుపాటి రమణయ్య, ఇలాసాగరం పాండురంగబాబు, వీఆర్వోలు పాటిబండ్ల మల్లీశ్వరి, గన్నారపు స్వాతి గార్లు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. సన్మాన గ్రహీతలు మొత్తం 27 మందికి 27 మంది హాజరయ్యారు. పలువురు ఉపాధ్యాయులు, పెద్దలు విద్యార్థులను ఆశీర్వదిస్తూ వారు మంచి భవిష్యత్తును పొందాలని తెలియజేశారు. విద్యార్థులు మాట్లాడుతూ ఇదొక మంచి కార్యక్రమం అని చాలా ఆనందంగా ఉందని ఈ స్థాయికి తెచ్చిన తమ తల్లిదండ్రులని, వారి ఉపాధ్యాయులను గుర్తు చేసుకున్నారు. జాతీయగీతంతో ఈ కార్యక్రమం ముగిసింది.

## అవుట్డోర్ జిమ్మును ను ప్రారంభించిన ఎమ్మెల్యే కందుల వాకింగ్ ట్రాకు ను ప్రారంభించిన యక్కలి కాశీ విశ్వనాథం




మార్కాపురం మే 28 (శ్రీ చక్ర)మార్కాపురం ఎస్వీకేపీ కళాశాల క్రీడా ప్రాంగణం నందు కళాశాల యొక్క యాజమాన్యపు అనుమతుల మేరకు ఎస్ వి కే పి కళాశాల వాకర్స్ అసోసియేషన్ వారు ఆరు లక్షల రూపాయల వ్యయముతో అవుట్డోర్ జిమ్, 900 మీటర్ల వాకింగ్ ట్రాక్ను ఏర్పాటు చేశారు. ఈరోజు ఉదయం అవుట్డోర్ జిమ్మును మార్కాపురం గౌరవ ఎమ్మెల్యే శ్రీ కందుల నారాయణ రెడ్డి గ(ప్రారంభించారు. కళాశాలలోని వాకింగ్ ట్రాకు ను కళాశాల యాజమాన్యం అధ్యక్షులు శ్రీ యక్కలి కాశీ విశ్వనాథం ప్రారంభించి నారు. వాకింగ్ చేసిన వారు జిమ్మును ఉపయోగించిన వారు విశ్రాంతి తీసుకొనుటకు ప్రజా ప్రజల యొక్క ఆర్థిక సాయంతో 25 బల్లలను కూడా ఏర్పాటు చేశారు. ఈ బల్ల లను ప్రముఖ పారిశ్రామికవేత్త శ్రీ పరమేశ్వర్ రెడ్డి గారు ప్రజల వినియోగము కొరకు ప్రారంభించినారు. జిమ్మును ప్రారంభించటమే కాకుండా గౌరవ ఎమ్మెల్యే గారు జిమ్ములోని ప్రతి ఎక్విప్మెంట్ యొక్క పనితీరును పరిశీలించటం కూడా జరిగినది.జిమ్మును ప్రారంభించిన శ్రీ నారాయణ రెడ్డి గారు మార్కాపురం పట్టణ ప్రజల ఆరోగ్య పరిరక్షణ కొరకై ఇంత సేవా కార్యక్రమాన్ని ప్రారంభించిన వాకర్స్ అసోసియేషన్ వారిని అభినందించారు. ఎంతో పేరు ప్రఖ్యాతులు కల ఈ కళాశాల యొక్క అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని సభాముఖంగా తెలియజేశారు. ఇంత విస్తారమైన ప్రాంగణముగల కళాశాలలో ఒక మహిళ ఇంజనీరింగ్ కళాశాలను ఏర్పాటు చేయవలసినదిగా కళాశాల యాజమాన్యములకు సూచన చేసినారు. జిల్లా కేంద్రమైన మార్కాపురాన్ని పారిశ్రామికంగా అభివృద్ధిచేసి పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది అనేకమందికి వైద్య విద్యా ఉపాధి సౌకర్యాలు కలుగజేయడానికి తమ పార్టీ నాయకుడు శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు మార్కాపురానికి చేయూతనిస్తారని తెలియజేశారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి మార్కాపురంలో మెడికల్ కాలేజీ కూడా ప్రారంభింపబడుతుందని ఎమ్మెల్యే గారు తెలియజేశారు. కళాశాల ప్రెసిడెంట్ శ్రీ యక్కలి కాశీ విశ్వనాథం గారు మాట్లాడుతూ ఎమ్మెల్యే గారి సహాయ సహకారాలతో కళాశాలను ఇంకా అభివృద్ధి పథంలో నడిపిస్తానని ఈ కళాశాలలో ఉద్యోగం పొంది వేరువేరు ప్రాంతాలలో పనిచేస్తున్న స్టాఫ్ అందరిని వారి యొక్క మాతృ సంస్థకు విలిపిస్తామని తెలియజేశారు. వాకర్స్ అసోసియేషన్ తరపున విశ్రాంతరీడర్ శ్రీ సూరె వెంకటేశ్వర్లు గారు ఆర్థిక సహాయం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ వాకింగ్ ట్రాకును ఏర్పాటు చేయటంలో సహాయ సహకారాలు అందించిన ఎమ్మెల్యే నారాయణ రెడ్డి, యక్కలి కాశీ విశ్వనాథం మరియు శ్రీ పరమేశ్వర రెడ్డి గార్లకు వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పౌర సన్మానం చేసినారు. జిమ్ ఏర్పాటు చేయడానికి ఆర్థిక సహాయం చేసిన అందరు ఈ సేవ కార్యక్రమం నకు హాజరు కావడం నేటి ప్రత్యేకత. ఈ కార్యక్రమం నకు సమన్వయ కర్త గా విశ్రాంత ప్రిన్సిపాల్ శ్రీ బచ్చులకూరి డేవిడ్ స్టోన్ వ్యవహరించారు.

## కార్యకర్తల సంబరాలతో రెండవ రోజు మహానాడు కార్యక్రమానికి హాజరైన మహాదేవపురం టిడిపి నాయకులు.



శిరివెళ్ళ., )స్థానిక శిరివెళ్ల మండలంలో కార్యకర్తల ఉత్సవంతో వైభవంగా జరుగుతున్న మహానాడు కార్యక్రమం కార్యకర్తలతో పసుపు పండుగల మారిందని కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి అలాగే మహాదేవపురం టిడిపి ఇంచార్జ్ మహేష్ , శ్రీ సర్వ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ చైర్మన్ రేచర్ల నాగేంద్ర తెలిపారు.ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆదేశాల మేరకు శిరివెళ్ల మండల కేంద్రంలో మినీ మహానాడు కార్యక్రమం భారీగా విజయవంతం చేసినందుకు టిడిపికార్యకర్తలకు భూమా అభిమానులకు కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి,అలాగే మహాదేవపురం టిడిపి ఇంచార్జ్ మహేష్, శ్రీ సర్వ లక్ష్మీనరసింహస్వామి ఆలయ చైర్మన్ రేచర్ల నాగేంద్ర, కృతజ్ఞతలు తెలియజేస్తూ, ముందుగా అన్న నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగిందని వారు తెలుపుతూ, మహానాడు కార్యక్రమాన్ని రెండు రోజులపాటు స్థానిక శిరివెళ్ల పట్టణంలోని టిడిపి ఫంక్షన్ హాల్లో నిర్వహించిన మహానాడు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన మహానాడు కార్యక్రమం సరికొత్త డిజిటల్ రికార్డు సృష్టించాయి. సాంకేతికతను అద్భుతంగా వాడుకుంటూ రాష్ట్రవ్యాప్తంగా1875 క్లస్టర్ల నుంచి వర్చువల్ విధానంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి అపూర్వ స్పందన వచ్చిందని ఆయన తెలుపుతూ రానున్న కాలంలో తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేయాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో మహాదేవపురం టిడిపి నాయకులు, పగడాల గురుబ్రహ్మం, వేల్పుల పోలరాజు,అంగడి శ్రీను, మధు, చిన్న, కోటిలింగం, తిమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రెండో రోజు మహానాడు జోష్--ఎన్టీఆర్‌కు నివాళులర్పించిన మంత్రి ఫరూక్



నంద్యాల మే 28 :తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న మహానాడు రెండో రోజు కార్యక్రమాలు నంద్యాలలో ఉత్సాహంగా జరిగాయి. నంద్యాల నియోజకవర్గంలోని 10 క్లస్టర్లలో పార్టీ శ్రేణులు భారీగా పాల్గొన్నారు. ఎన్టీఆర్ షాదీఖానాలో జరిగిన 3వ క్లస్టర్, గోస్పాడులో నిర్వహించిన 10వ క్లస్టర్ మహానాడులో రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్‌ఎండి ఫరూక్, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌ఎండి ఫిరోజ్, మహానాడు అబ్జర్వర్ నారాయణస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. అనంతరం కేక్ కటింగ్ నిర్వహించారు. మంత్రి ఫరూక్ మాట్లాడుతూ కార్యకర్తల ఉత్సాహం పార్టీకి బలమని అన్నారు. ఎన్టీఆర్ ఆశయాల సాధనకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. క్లస్టర్ల వారీగా శ్రేణులు చూపుతున్న స్పందనతో పార్టీ మరింత బలోపేతం అవుతుందన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌పై కఠిన చర్యలు --జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్

నంద్యాల మే 28:నంద్యాల జిల్లాలో మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై పోలీసులు కఠిన చర్యలు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ తెలిపారు. మార్చి నుంచి మే 2026 వరకు జిల్లాలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో 1,500 మంది పట్టుబడగా, కోర్టులు మొత్తం రూ.33,93,880 జరిమానా విధించాయని, 17 మందికి జైలు శిక్షలు పడినట్లు వెల్లడించారు.జిల్లాలో ప్రమాదాల నియంత్రణ కోసం ముఖ్య కూడళ్లు, పాఠశాలలు, కళాశాలలు, ప్రమాద ప్రాంతాల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేసి కోర్టులో హాజరుపరచగా న్యాయస్థానాలు జరిమానాలు, జైలు శిక్షలు విధించాయని పేర్కొన్నారు.సబ్‌డివిజన్ వారీగా నంద్యాలలో 1,190 మంది, ఆళ్లగడ్డలో 139 మంది, డోన్‌లో 60 మంది, ఆత్మకూరులో 128 మంది డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడ్డారని తెలిపారు.మద్యం సేవించి వాహనం నడవడం వల్లనే అధికంగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ఎస్పీ తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, అతివేగం, రాంగ్‌రూట్ ప్రయాణం, నిర్లక్ష్య డ్రైవింగ్‌కు దూరంగా ఉండాలని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్, ఆర్సీ, ఇన్సూరెన్స్ పత్రాలు వెంట ఉంచుకోవాలని సూచించారు.



# టీడీపీకి గేమ్ ఛేంజర్ కానున్న మహిళా రిజర్వేషన్

విజయవాడ, మే 28, (న్యూస్ పల్స్) మహానాడు వేదికగా టీడీపీ చరిత్రాత్మక ప్రకటన చేసింది. మహిళా రిజర్వేషన్ బిల్లుతో సంబంధం లేకుండానే.. మహిళలకు 33 శాతం సీట్లు ఇవ్వబోతున్నట్టు ప్రకటించింది. ఈ మేరకు మహానాడులో తీర్మానం చేశారు. ఈ ఒక్క ప్రకటన.. ఏపీ రాజకీయాన్ని ఎలా మార్చబోతోంది. విపక్షాలకు ఒక రకంగా ఇది టీడీపీ విసిరిన సవాల్ అనుకోవచ్చా.. ఇప్పుడు వైసీపీ స్టాండ్ ఎలా ఉండే అవకాశం ఉంది..మహానాడు మొదటిరోజే చరిత్రలో నిలిచే పోయే సంఘటన కనిపించింది. గతానికి భిన్నంగా హైబ్రిడ్ మోడల్‌లో మహానాడు నిర్వహిస్తున్న టీడీపీ.. పూర్తిగా డిజిటల్ వేదికపై మీటింగ్స్ నిర్వహిస్తోంది. స్త్రీశక్తి అనే థీమ్‌తో ఈసారి మహానాడు నిర్వహిస్తున్న టీడీపీ.. మహిళా సాధికారత, యువత పాత్ర, సామాజిక సమతుల్యత లాంటి అంశాలకు ప్రాధాన్యం ఇస్తూ కార్యక్రమాలను రూపొందించింది. ఐతే పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మహానాడు వేదిక నుంచి నారా లోకేష్.. భారీ అనౌన్స్‌మెంట్ చేశారు. మహిళల కోసం టీడీపీ తీసుకున్న చారిత్రక నిర్ణయాన్ని మహానాడు వేదికపై నుంచి ప్రకటించారు. మహిళా రిజర్వేషన్‌తో సంబంధం లేకుండా.. భవిష్యత్‌లో అన్ని ఎన్నికల్లో మహిళలకు 33శాతం సీట్లు రిజర్వ్ చేయాలని టీడీపీ నిర్ణయించింది. ఇదే ఇప్పుడు ఏపీ పొలిటికల్ సర్కిల్స్‌లో హాట్‌టాపిక్ అవుతోంది.ఎన్నికల టైమ్‌లో చాలా పార్టీలు మహిళా సాధికారత గురించి మాట్లాడతాయని.. ఐతే ఎలక్షన్స్ తర్వాత మహిళలను మర్చిపోతాయని.. టీడీపీ విధానం.. నినాదం రెండూ మహిళల అభ్యున్నతే అన్నారు లోకేశ్. మహిళల విషయంలో గతంలో టీడీపీ చారిత్రక నిర్ణయాలు తీసుకుంది. ఎన్టీఆర్ మహిళలకు ఆస్తి హక్కు కల్పిస్తే.. చంద్రబాబు సీఎంగా విద్యా సంస్థల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించారు. ఇప్పుడు పార్టీ అభ్యర్థుల్లో 33శాతం రిజర్వేషన్ కల్పించడంతో టీడీపీ మరో ముందడుగు వేసింది. టీడీపీ నిర్ణయం అమల్లోకి వస్తే.. పొలిటికల్‌గా గేమ్‌ఛేంజర్‌గా మారే అవకాశాలు క్లియర్‌గా కనిపిస్తున్నాయ్. నెక్ట్స్ ఎన్నికల్లో సైకిల్ పార్టీకి అతి పెద్ద ఆయుధంగా మారే అవకాశం ఉంటుంది. ఐతే అటు టీడీపీ ఒక్క స్టేట్‌మెంట్‌తో.. విపక్షాలకు సవాల్ విసిరినట్లు కూడా అయింది. ఇది రాజకీయాన్ని మలుపు తిప్పే అవకాశాలు లేకపోలేదనే చర్చ జరుగుతోంది.రిజర్వేషన్ బిల్లుతో సంబంధం లేకుండా.. మహిళలకు 33శాతం సీట్లు ఇస్తే మాత్రం.. దేశ రాజకీయాల్లోనే టీడీపీ ప్రత్యేక స్థానంలో ఉంటుంది. ప్రకటనల సంగతి ఎలా ఉన్నా.. జాతీయ స్థాయిలో ఏ పార్టీ కూడా మహిళలకు కచ్చితంగా 33శాతం టికెట్లు ఇవ్వడం లేదు. చాలా పార్టీలు 10 నుంచి 18శాతం మాత్రమే ఇస్తున్నాయ్. ఇదంతా ఎలా ఉన్నా.. ఇప్పుడు టీడీపీ చేసిన ప్రకటన వైసీపీని టార్గెట్ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయ్. మహిళలకు సీట్ల కేటాయింపు విషయంలో ఆ పార్టీలు ఇదే దారిలో ప్రయాణించాల్సి ఉంటుంది. వాళ్లు కూడా 33శాతం సీట్ల కేటాయింపునకు ఫిక్స్ కావాల్సి ఉంటుంది. . చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు మహిళలకు కల్పించే వీలుగా ఈ బిల్లును ప్రవేశపెట్టగా.. మూడింట రెండు వంతు మెజారిటీ లేక వీగిపోయింది ఈ బిల్లు. అయితే ఈ బిల్లు ఇప్పుడు మరోసారి పార్లమెంట్లో ప్రవేశ పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తోంది. సీఎం చంద్రబాబుతో పాటు మంత్రి నారా లోకేష్ ఈ మహిళా బిల్లు పై గట్టిగానే మాట్లాడుతున్నారు. జాతీయస్థాయిలో మిగతా రాజకీయ పక్షాలకు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ తరుణంలో మహానాడు వేదికగా మహిళా రిజర్వేషన్ బిల్లుపై సంచలన నిర్ణయం తీసుకుంది తెలుగుదేశం పార్టీ. బిల్లు ఆమోదంతో సంబంధం లేకుండా 2029 ఎన్నికల్లో 33 శాతం మహిళలకు టిక్కెట్లు ఇస్తామని ప్రకటించింది తెలుగుదేశం.స్త్రీ శక్తి థీమ్ తో సాగిన మహానాడు లో అదే మహిళలకు సంబంధించి కీలక ప్రకటన చేశారు నారా లోకేష్. పార్లమెంటులో బిల్లుతో సంబంధం లేకుండా 2029 ఎన్నికల్లో 33% మహిళలకు రిజర్వేషన్లు కల్పిస్తామని ప్రకటించారు. అంటే వచ్చే ఎన్నికల్లో దాదాపు 50 మంది మహిళా ఎమ్మెల్యేలు సభకు రానున్నారు అన్నమాట. ఇప్పటికే నాయకులు తమ మహిళా వారసులను రంగంలోకి దించారు. పార్టీతో పాటు పాలనలో భాగస్వామ్యం కల్పిస్తున్నారు. ఇప్పుడు మహానాడు వేదికగా యువరాజు లోకేష్ ప్రకటనతో సీనియర్ నేతలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా మహానాడు వేదికపై పెద్ద చర్చ నడిచింది. అయితే చాలామంది నేతలు కుమార్తెలు లేకపోవడంతో కోడళ్లను రంగంలోకి దించేందుకు అక్కడి నుంచే ప్రణాళిక మొదలుపెట్టారు. మొత్తానికైతే మహానాడు వేదికగా తొలి రోజు ఒక సంచలన నిర్ణయం వెలువడటం నిజంగా గొప్ప విషయమే.దీంతో రాజకీయ సమీకరణాలే మారిపోతాయ్. టీడీపీ చేసిన ఒక్క ప్రకటన.. ఆ పార్టీ విధానాలకు అనౌన్స్‌మెంట్‌లా మాత్రమే కాదు.. రాజకీయాన్ని మార్చబోయే అస్త్రంగా కనిపిస్తోంది. మిగతా పార్టీల రియాక్షన్ ఎలా ఉంటుంది.. ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారో చూడాలి

## కొత్త విమానాశ్రయాలకు రెడీ

కాకినాడ, మే 28, (న్యూస్ పల్స్)ఏపీలో కొత్తగా ఎయిర్‌పోర్ట్‌లకు సంబంధించి ప్రతిపాదనలు వచ్చిన సంగతి తెలిసిందే. కాకినాడ జిల్లాలో కూడా కొత్తగా ఎయిర్‌పోర్ట్‌ను ప్లాన్ చేయగా.. తుని-అన్నవరం మధ్య విమానాశ్రయం ఏర్పాటుకు ప్రతిపాదించారు. తాజాగా విమానాశ్రయం సాధ్యతపై ఆంధ్రప్రదేశ్ ఎయిర్‌పోర్టు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ నివేదిక కోరింది. దీంతో కాకినాడ జిల్లా అధికారులు త్వరలోనే క్షేత్రస్థాయిలో పరిశీలించి ఎయిర్‌పోర్ట్ అంశంపై సమగ్ర సమాచారంతో ఓ నివేదికను సిద్ధం చేసి పంపించనున్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలో కొత్తగా ఏడు ఎయిర్‌పోర్ట్‌లను ప్లాన్ చేసింది. ఇప్పటికే ప్రతిపాదనల్ని కేంద్రానికి పంపించగా.. ప్రస్తుతం కసరత్తు జరుగుతోంది. ఈ ఏడు విమానాశ్రయాల్లో కాకినాడ జిల్లాలో ప్లాన్ చేసిన ఎయిర్‌పోర్ట్ భూముల కేటాయింపునకు సంబంధించి కాస్త గందరగోళం ఏర్పడింది. తుని-అన్నవరం మధ్య ఏర్పాటు చేయాలని భావించారు.. ఆ తర్వాత పాయకరావుపేట తుని మధ్యలో అంటూ ప్రచారం జరిగింది. అయితే మళ్లీ తుని-అన్నవరం మధ్య ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. తాజాగా ఈ ఎయిర్‌పోర్ట్‌కు సంబంధించి అప్డేట్ వచ్చింది.ఆంధ్రప్రదేశ్ ఎయిర్‌పోర్టు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కీలక ఆదేశాలు ఇచ్చింది. తుని-అన్నవరం మధ్య విమానాశ్రయం ఏర్పాటుకు సంబంధించి సాధ్యాసాధ్యాలపై నివేదిక ఇవ్వాలని కాకినాడ జిల్లా కలెక్టర్, అధికారుల్ని కోరింది. భూసేకరణకు సంబంధించి వివరాలు అడిగారు. ప్రభుత్వ భూముల లభ్యత, ఎయిర్‌పోర్ట్ ప్రతిపాదించిన చోటి నుంచి రోడ్డు ఎంత దూరంలో ఉంది. నీళ్లు, విద్యుత్ సహా మిగిలిన సౌకర్యాలు ఉన్నాయా.. భూములకు సంబంధించిన సర్వే నంబర్లు, రికార్డులు వంటి అంశాలపై నివేదిక కోరారు. ఆంధ్రప్రదేశ్ ఎయిర్‌పోర్టు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆదేశాల మేరకు కాకినాడ జిల్లా అధికారులు త్వరలోనే రంగంలోకి దిగి వివరాలు సేకరించి నివేదికను అందించనున్నారు.కాకినాడ జిల్లాలో ఎయిర్‌పోర్ట్ ప్రతిపాదన వచ్చిన సమయంలో తుని-అన్నవరం మధ్య తొండంగి మండలం బెండపూడి, పీఈ చిన్నాయిపాలెం మధ్య ప్లాన్ చేశారు. కొత్త విమానాశ్రయానికి అవసరమైన భూమిని కూడా గుర్తించారు. అలాగే అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి ప్రాథమికంగా ఓ నివేదికను అందజేశారు. కోల్‌తా-చెన్నై నేషనల్ హైవే 16కు ఆనుకుని, అన్నవరం రైల్వేస్టేషన్‌కు మూడు కిలోమీటర్ల సమీపంలో స్థలాన్ని గుర్తించారు. 2024లో అప్పటి కాకినాడ జిల్లా కలెక్టర్ పీ ఎయిర్‌పోర్టు డెవలప్‌మెంట్‌కార్పొరేషన్‌కు నివేదికను అందజేశారు.. ఆ తర్వాత మళ్లీ ఈ కొత్త ఎయిర్‌పోర్ట్ ప్రతిపాదనలపై క్లారిటీ రాలేదు.. తాజాగా మరోసారి వివరాలు కోరారు. ఈ ఎయిర్‌పోర్ట్ అందుబాటులోకి వస్తే.. ఎయిర్ కార్గో ద్వారా కాకినాడ పోర్టు నుంచి ఆ చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉన్న కంపెనీల నుంచి ఎగుమతులు చేయొచ్చంటున్నారు.

## విశాఖపట్నం డబుల్ డెక్కర్ మెట్రో కారిడార్

విశాఖపట్టణం, మే 28, (న్యూస్ పల్స్)విశాఖపట్నంలో డబుల్ డెక్కర్ మెట్రో కారిడార్‌కు సంబంధించి కన్సల్టెన్సీ సంస్థ రైట్స్ కేంద్రానికి కీలక ప్రతిపాదన చేసింది. విశాఖపట్నంలో డబుల్ డెక్కర్ మెట్రో కారిడార్ 20 కిలోమీటర్లు కాకుండా 13 కిలోమీటర్లు సరిపోతుందని కేంద్రానికి తెలిపింది. వాస్తవానికి ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్ 20 కిలోమీటర్లకు ప్రతిపాదనలు పంపింది.. కానీ 13 కిలోమీటర్లు సరిపోతుందని రైట్స్ చెబుతోంది.విశాఖపట్నం డబుల్ డెక్కర్ మెట్రో కారిడార్‌కు సంబంధించిన ప్రతిపాదనలు కేంద్రం దగ్గర ఉన్నాయి. మొత్తం 20 కిలోమీటర్లు మేరు డబుల్ డెక్కర్ మెట్రో కారిడార్‌ను ప్రతిపాదించగా.. ఈ అంశంపై సర్వే చేసిన రైట్స్ కన్సల్టెన్సీ మాత్రం 13 కిలోమీటర్లు చాలని కేంద్రానికి సిఫార్సు చేసినట్లు తెలుస్తోంది. డబుల్ డెక్కర్ మెట్రో కారిడార్ గాజువాక నుంచి హనుమంతవాక వరకు సరిపోతుందని కేంద్రానికి రైట్స్ కన్సల్టెన్సీ సూచించినట్లు సమాచారం. విశాఖపట్నంలో ఏకంగా 140.13 కిలోమీటర్లు మెట్రో రైల్ ప్రాజెక్టును ప్రతిపాదించారు. ముందుగా మొదటి దశలో 46.23 కిలోమీటర్ల పొడవున రూ.11,498 కోట్లతో ఈ ప్రాజెక్టుకు ప్రతిపాదనలు చేశారు.ఇంతలో నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా నగరం మధ్యలోని నేషనల్ హైవే దగ్గర ట్రాఫిక్ నియంత్రణ కోసం ఫ్లై ఓవర్ నిర్మిస్తామని తెలిపింది. లంకెలపాలెం నుంచి మధురవాడ వరకు ప్లాన్ చేశారు. ఈ క్రమంలో మెట్రో రైలు ప్రాజెక్టులో డబుల్‌డెక్కర్ కారిడార్ ప్రతిపాదన వచ్చింది. ఆంధ్రప్రదేశ్ మెట్రో రైల్ కార్పొరేషన్ 20 కిలోమీటర్ల మేర డబుల్ డెక్కర్ కారిడార్ ఏర్పాటుకు ప్రతిపాదించారు. ఈ మెట్రో డబుల్ డెక్కర్ కారిడార్‌ను స్టీల్‌ప్లాంట్ నుంచి గాజువాక వరకు 5 కిలోమీటర్లు.. తాటిచెట్లపాలెం నుంచి మధురవాడ వరకు 15 కిలోమీటర్లు ప్లాన్ చేశారు. నేషనల్ హైవే మధ్యలో మెట్రో కారిడార్ స్టీల్‌ప్లాంట్ నుంచి కొమ్మాది వరకు నిర్మించాలని భావించారు.ఈ ప్రతిపాదనతో భూసేకరణ అవసరం ఉండదని ఇలా డిజైన్ చేశారు. అలాగే మెట్రో ప్రాజెక్టు వ్యయం కూడా తగ్గుతుందన్నది భావించారు. మెట్రో కారిడార్ ఎన్‌హెచ్‌ఏఐ నిర్మిస్తామన్న ఫ్లైఓవర్‌పై వచ్చేలా డిజైన్ చేశారు. ఈ మేరకు రాష్ట్ర మెట్రో రైల్ కార్పొరేషన్ కేంద్రానికి ఈ ప్రతిపాదనలకు సంబంధించిన డీపీఆర్‌ను పంపింది. నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులు పెరిగాయి.. ఈ క్రమంలో నగర ప్రజలు మెట్రో రైల్ వస్తే బావుంటుందని ఎదురు చూస్తున్నారు. ఇంతలో డబుల్ డెక్కర్ ప్రతిపాదనల్ని కుదించాలని రైట్స్ సంస్థ కేంద్రానికి సిఫార్సు చేయడం చర్చనీయాంశమైంది. 20 కిలో మీటర్లకు ప్రతిపాదిస్తే 13 కిలోమీటర్లకు కుదించడం దారుణమన్నారు.

## షర్మిళకు రాజ్యసభ..


కడప, మే 28, (న్యూస్ పల్స్) దేశవ్యాప్తంగా రాజ్యసభ ఎన్నికల సందడి కనిపిస్తోంది. పది రాష్ట్రాల నుంచి 24 మంది ఎంపీలు పదవీ విరమణ చేస్తున్నారు. వారి స్థానంలో కొత్త వారి ఎంపికకు సంబంధించి ఎన్నికలు జరగనున్నాయి. ఏపీ నుంచి నలుగురు సభ్యులు పదవీ విరమణ చేయనుండగా.. ఆ పదవులన్నీ కూటమి ఖాతాలోనే పడనున్నాయి. మరోవైపు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు



వైయస్ షర్మిలకు సైతం రాజ్యసభ పదవి ఖాయమని ప్రచారం నడుస్తోంది. తెలుగు రాష్ట్రాల్లో రాజశేఖరరెడ్డి కుటుంబాన్ని కాంగ్రెస్ వైపునకు తిప్పేందుకు షర్మిల కు ఛాన్స్ ఇస్తారని తెలుస్తోంది. ప్రధానంగా ఆమెను కర్ణాటక నుంచి రాజ్యసభకు ఎంపిక చేస్తారని పొలిటికల్ వర్గాల్లో ప్రచారం నడుస్తోంది. ప్రస్తుతానికి ఆమెకు సానుకూలమైన వాతావరణం ఉన్నట్లు తెలుస్తోంది.కర్ణాటక నుంచి ముగ్గురు సభ్యులు పదవీ విరమణ చేయనున్నారు. ఆ మూడు పదవులు కాంగ్రెస్ పార్టీకి దక్కనున్నాయి. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే సైతం పదవీ విరమణ చేయనున్నారు. అయితే కర్ణాటకలో సీఎం మార్పు ఉంటుందన్న ప్రచారం నడుస్తోంది. అదే జరిగితే డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ ముఖ్యమంత్రి పదవి కోసం ఆశిస్తున్నారు. అయితే సిద్ధరామయ్య వర్గం దానిని అడ్డుకుంటోంది. మద్యేమార్గంగా మల్లికార్జున్ ఖర్గేకు ముఖ్యమంత్రి పదవి అప్పగించి.. రాజ్యసభకు సిద్ధరామయ్యకు పంపిస్తారని తెలుస్తోంది. మరో రెండు రాజ్యసభ పదవుల్లో ఒకటి షర్మిల కు ఖాయం చేసినట్లు పొలిటికల్ వర్గాల్లో నడుస్తోంది. అటు డీకే శివకుమార్ వర్గం సైతం షర్మిలకు మద్దతు తెలుపుతున్నట్లు తెలుస్తోంది.తన తండ్రి పేరుతో తెలంగాణలో పార్టీని ఏర్పాటు చేశారు షర్మిల. కానీ పెద్దగా వర్కౌట్ కాకపోవడంతో కాంగ్రెస్ పార్టీలో విలీనం చేశారు. విలీన సమయంలోనే షర్మిలకు గట్టి హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ తరుపున రాజ్యసభ పదవి ఇస్తామని హామీ ఇచ్చారని సమాచారం. ఇప్పుడు దాని ప్రకారం కర్ణాటక నుంచి షర్మిలను ప్రమోట్ చేస్తారని తెలుస్తోంది. ఈ విషయంలో రాహుల్ గాంధీతో పాటు ప్రియాంక గాంధీ సానుకూలంగా ఉన్నట్లు సమాచారం. షర్మిలకు రాజ్యసభ పదవి ఇవ్వడం ద్వారా తెలుగు రాష్ట్రాల్లో వైయస్ రాజశేఖర్ రెడ్డి అభిమానులను మరింతగా ఆకర్షించవచ్చన్నది కాంగ్రెస్ ఆలోచన. వచ్చే ఎన్నికల నాటికి ఏపీలో సైతం ఓట్ల పరంగా కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలంటే.. షర్మిల నాయకత్వాన్ని మరింత పెంచాలని ఈ నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది.

## భారంగా మారుతున్న పోలవరం పునరావాసం

ఏలూరు, మే 28 (న్యూస్ పల్స్)ఆంధ్రప్రదేశ్లో నిర్మాణంలో ఉన్న పోలవరం ప్రాజెక్టు రాష్ట్రానికి అత్యంత కీలకమైన జల ప్రాజెక్టులలో ఒకటిగా భావిస్తున్నారు. సాగునీరు, తాగునీరు, విద్యుత్ ఉత్పత్తి అవసరాలను తీర్చే లక్ష్యంతో ఈ ప్రాజెక్టును ప్రభుత్వం వేగంగా ముందుకు తీసుకెళ్తోంది. అయితే ప్రాజెక్టు నిర్మాణం ఎంత ముఖ్యమో, దాని ప్రభావిత ప్రాంతాల్లో పునరావాసం అంతకంటే పెద్ద సవాలుగా మారుతోంది.పోలవరం ప్రాజెక్టు కారణంగా అనేక గ్రామాలు ముంపు ప్రాంతాలుగా మారుతున్నాయి. ముఖ్యంగా గోదావరి పరివాహక ప్రాంతంలోని గ్రామాల ప్రజలు తమ ఇళ్లు, భూములు కోల్పోయే పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. తరతరాలుగా నివసిస్తున్న ప్రాంతాలను విడిచి వెళ్లాల్సి రావడంతో బాధిత కుటుంబాల్లో ఆందోళన పెరుగుతోంది. తమ జీవన విధానం పూర్తిగా మారిపోతుందనే భయం కూడా వారిలో కనిపిస్తోందిప్రభుత్వం పరిహారం, ఇళ్ల స్థలాలు, పునరావాస కాలనీలు కల్పిస్తున్నప్పటికీ అనేక మంది ఇంకా అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. భూముల విలువకు సరిపడా పరిహారం అందడం లేదని కొందరు చెబుతుంటే, కొత్త ప్రాంతాల్లో మౌలిక వసతులు సరిగా లేవని మరికొందరు అంటున్నారు. తాగునీరు, రహదారులు, పాఠశాలలు, ఆసుపత్రులు వంటి సదుపాయాలు పూర్తిస్థాయిలో లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని స్థానికులు చెబుతున్నారు.వ్యవసాయం మీద ఆధారపడే కుటుంబాలకు పరిస్థితి మరింత క్లిష్టంగా మారుతోంది. పంట భూములు కోల్పోవడంతో జీవనోపాధి దెబ్బతింటోంది. కొత్త ప్రాంతాల్లో తిరిగి వ్యవసాయం ప్రారంభించడం అంత సులభం కాకపోవడంతో కొందరు ఇతర ఉపాధి మార్గాలను వెతుక్కోవాల్సి వస్తోంది. దీంతో ఆర్థిక ఒత్తిడి పెరుగుతోందని బాధితులు చెబుతున్నారు.పోలవరం వంటి భారీ ప్రాజెక్టులు రాష్ట్ర అభివృద్ధికి అవసరమే అయినప్పటికీ, ప్రభావిత కుటుంబాల భవిష్యత్తును కూడా సమానంగా దృష్టిలో పెట్టుకోవాల్సిన అవసరం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. కేవలం డబ్బు చెల్లించడం కాకుండా, స్థిరమైన జీవనోపాధి కల్పించడం ముఖ్యమని సూచిస్తున్నారు.అలాగే ప్రాజెక్టు ప్రాంత ప్రజలతో నిరంతరం చర్చలు జరపడం అవసరమని సామాజిక వర్గాలు చెబుతున్నాయి. వారి సమస్యలను అర్థం చేసుకుని పరిష్కారాలు చూపితే వ్యతిరేకత తగ్గే అవకాశం ఉంటుందని భావిస్తున్నారు. అధికారులు, ప్రజల మధ్య సమన్వయం లేకపోతే వివాదాలు మరింత పెరిగే ప్రమాదం ఉందని అంటున్నారు.ఇటీవల పోలవరం ప్రాజెక్టు పనులు వేగవంతం అవుతున్న నేపథ్యంలో పునరావాస అంశం మరోసారి చర్చనీయాంశంగా మారింది. ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే రాష్ట్రానికి దీర్ఘకాలిక ప్రయోజనాలు ఉంటాయని ప్రభుత్వం చెబుతోంది. కానీ పునరావాసం సమర్థంగా అమలు కాకపోతే బాధితుల్లో అసంతృప్తి కొనసాగుతుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారుమొత్తానికి పోలవరం ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుకు కీలకమైనదే అయినప్పటికీ, ప్రభావిత ప్రజల జీవన ప్రమాణాలు దెబ్బతినకుండా చూడటం కూడా అంతే ముఖ్యమని నిపుణులు సూచిస్తున్నారు. అభివృద్ధి, ప్రజల సంక్షేమం రెండింటికీ సమాన ప్రాధాన్యం ఇచ్చినప్పుడే ఇలాంటి భారీ ప్రాజెక్టులు పూర్తి స్థాయిలో విజయవంతమవుతాయని చెబుతున్నారు.



## ఏకగ్రీవాలను అడ్డుకోండి-జగన్ క్లారిటీ

గుంటూరు, మే 28, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికల్లో సరికొత్త పాచిక వేశారు. ఎక్కడ ఏకగ్రీవాలు అనే మాట లేకుండా చూడాలని చూస్తున్నారు. పొరపాటున ఎక్కడైనా ఏకగ్రీవాలు జరిగితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జిలపై వేటు వేస్తానని హెచ్చరించారు. తద్వారా ఎక్కడ పార్టీ నేతలు తప్పించుకోకుండా ఉండేందుకు ముందుగానే వారిని కట్టడి చేసే ప్రయత్నం చేస్తున్నారు. సాధారణంగా స్థానిక సంస్థల ఎన్నికలు అధికార పార్టీకి అనుకూలంగా ఉంటాయి. ప్రజలు కూడా ఎక్కువగా ఏకగ్రీవాలకు మొగ్గు చూపుతారు. ఎందుకంటే స్థానికంగా రాజకీయ అంశాలు ఎక్కువగా ప్రభావం చూపుతాయి. గ్రామ పెద్దల ప్రమేయంతో చాలాచోట్ల ఏకగ్రీవాల వైపే చూస్తారు. ముఖ్యంగా పంచాయతీలకు ఏకగ్రీవాలు అనేవి సర్వసాధారణం. కానీ ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి ఏకగ్రీవం అన్న మాట వినిపించకూడదు అంటూ సొంత పార్టీ నేతలను హెచ్చరించడం బ్లాక్మెయిలింగ్ కిందకి వస్తుంది.2021లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా మండలం మొత్తానికి ఒకే పదవిగా ఉండే జడ్పిటిసిలను సైతం ఏకగ్రీవం చేసుకున్నారు. పంచాయితీల గురించి చెప్పనవసరం లేదు. ఇక ఎంపీటీసీల గురించి చెప్పనవసరం లేదు. అన్ని ఏకగ్రీవాలే. ఎందుకంటే అధికార పార్టీగా ఉన్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విధానాలను నిరసిస్తూ ప్రాదేశిక ఎన్నికలను బహిష్కరించారు చంద్రబాబు. అప్పట్లో అంతలా ఉండేది ఏకగ్రీవాల పర్వం. ఒక అధికారాన్ని చేపట్టిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ.. ఇప్పుడు ప్రతిపక్షంలోకి వెళ్లాక ఏకగ్రీవాలు వద్దు అంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. గతంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏ రీతిలో ఏకగ్రీవాలను చేసుకుందో జగన్మోహన్ రెడ్డికి తెలియంది కాదు. అయితే ఆయన తెలివిగా ఇప్పుడు ఆ బాధ్యతను నియోజకవర్గం అప్పగించారు. అంటే తప్పకుండా పోటీ ఉంటే పార్టీ ఓటు బ్యాంకు ఎటు వెళ్లదన్నది జగన్మోహన్ రెడ్డి ఆలోచన.

## వైద్య మంత్రి ఇలాకాలో ఉచిత వైద్య సేవలు

అనంతపురం, మే 28 ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఆస్పత్రుల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరిచే పనిలో ఉంది. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఆస్పత్రుల్లో అవసరమైన యంత్రాలు, పరికరాలను ఏర్పాటు చేస్తోంది. వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సొంత నియోజకవర్గం ధర్మవరం ప్రభుత్వ ఆస్పత్రికి 21 రకాల యంత్రాలు, పరికరాలు మంజూరయ్యాయి. మంత్రి చొరవ తీసుకోవడంతో వీటిని అందుబాటులోకి తీసుకొచ్చారు. ధర్మవరం ప్రభుత్వ ఆస్పత్రిలో అన్ని రకాల పరీక్షలు, శస్త్రచికిత్సలను పైసా ఖర్చు లేకుండా ఉచితంగా చేయించుకోవచ్చని చెబుతున్నారు అధికారులు.ధర్మవరం ప్రభుత్వ ఆస్పత్రిలో ఫుల్లీ ఆటోమేటిక్ బయోకెమిస్ట్రీ అనలైజర్ యంత్రం అందుబాటులోకి వచ్చింది. రక్తం, మూత్రం శాంపిల్స్‌ను సేకరించి తక్కువ సమయంలోనే రిపోర్ట్ అందిస్తారు. అతి తక్కువ సమయంలో ఎక్కువ పరీక్షలు చేయొచ్చు. ఈ ఆస్పత్రిలో ప్రతిరోజూ 40 నుంచి 50 మందికి రక్త, మూత్ర పరీక్షలు చేస్తున్నారు. ధర్మవరం ఆస్పత్రిలో చేసే 20 రకాల పరీక్షలు ప్రైవేట్ ల్యాబ్‌లో చేయిస్తే రూ.2,500 నుంచి రూ.4 వేల వరకు ఖర్చవుతుంది. అదే ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ సేవలు పూర్తిగా ఉచితం.అలాగే ఫోర్ ప్రోబ్ అల్ట్రా సోనోగ్రామ్ విత్ కలర్ డాప్లర్ యంత్రం కూడా అందుబాటులోకి తీసుకొచ్చారు. కిడ్నీలు, లివర్, గాల్ బ్లాడర్, పాంక్రియాస్ వంటి సమస్యల్ని గుర్తిస్తుంది. ఫ్యాటీ లివర్, కిడ్నీలో రాళ్లు, గాల్ బ్లాడర్‌లో రాళలు, అపెండిసైటిస్, గుండెకు సంబంధించిన సమస్యల్ని తెలుసుకోవచ్చు. ఈ యంత్రం ద్వారా మహిళలకు గర్భసంచికి సంబందించిన సమస్యలు, గర్భిణుల్లో బిడ్డ గుండె పనితీరును తెలుసుకోవచ్చంటున్నారు.డబుల్ పంచ్ ల్యాప్రోస్కోపీ మెషిన్ కూడా అందుబాటులోకి వచ్చింది. సాధారణ శస్త్రచికిత్సలు, అపెండిక్స్ తొలగింపు, హెర్నియాను బాగు చేయడం, పిత్తాశయంలో రాళ్లు తొలగించవచ్చంటున్నారు. ఆయా ఆపరేషన్లు బయటకు చేయించుకోవాలంటే రూ.30వేల నుంచి రూ.50 వేల వరకు ఖర్చవుతుంది.. ధర్మవరం ప్రభుత్వ ఆస్పత్రిలో మాత్రం పూర్తిగా ఉచితంగానే ఆపరేషన్లు చేస్తున్నారు. ధర్మవరం ప్రభుత్వ ఆస్పత్రిలో అందుబాటులోకి తీసుకొచ్చిన కొత్త యంత్రాలు, వైద్య పరికరాలు ప్రజలకు అందబాటులోకి వచ్చాయన్నారు సూపరిండెంటెంట్ వైద్య సేవల్ని 24 గంటలు అందిస్తున్నామని.. ఆపరేషన్లు చేస్తున్నామన్నారు.మరోవైపు శ్రీసత్యసాయి జిల్లాకు ప్రభుత్వం వరుసగా శుభవార్తలు వినిపిస్తోంది, సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో డీఆర్‌డీవో ఫిఫ్త్ జనరేషన్ స్టెల్త్ యుద్ధ విమాన తయారీ ప్లాంట్ ఏర్పాటు చేయనున్నారు. సీఎం చంద్రబాబు చేతుల మీదుగా మే 15న ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన జరగనున్నట్లు సమాచారం. ఈ ప్లాంట్‌లో అడ్వాన్స్‌డ్ మీడియం కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్‌లు తయారు చేస్తారు. ఈ ప్లాంట్ కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం డీఆర్‌డీవోకు 600 ఎకరాల భూమిని కేటాయించింది. మరో 400 ఎకరాలను త్వరలోనే కేటాయించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. 2029 నాటికి ఈ ప్లాంట్ ప్రారంభించాలనే ఉద్దేశంతో అధికారులు చర్యలు చేపడుతున్నారు.మరోవైపు శ్రీసత్యసాయి జిల్లాను ఏరోస్పేస్, డిఫెన్స్ తయారీ హబ్‌గా అభివృద్ధి చేయాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. ఇందులో భాగంగా ఇప్పటికే పాలసముద్రం వద్ద భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ రూ.500 కోట్లతో డిఫెన్స్ సిస్టమ్స్ ఇంటిగ్రేషన్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయనుంది. మడకశిరలో కళ్యాణి స్ట్రాటజిక్ సిస్టమ్స్ లిమిటెడ్ సంస్థ డిఫెన్స్ ఎనర్జిటిక్స్ తయారీ కాంప్లెక్స్ ఏర్పాటు చేయనుంది. ఇప్పుడేమో శ్రీసత్యసాయి జిల్లాలో రూ.51 వేలకోట్లతో సోలార్ పవర్ ప్లాంట్ నిర్మాణానికి ఏపీ స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు ఆమోదం తెలిపింది. మంత్రివర్గం ఆమోదం అనంతరం ఈ ప్రాజెక్టు పట్టాలెక్కనుంది.

# మందు తలకెక్కిందా.. హ్యాంగోవర్ తగ్గాలంటే ఇలా ట్రై చేయండి



హ్యాంగోవర్ అనేది అతిగా మద్యం సేవించడం వల్ల వచ్చే ఒక అసౌకర్యమైన పరిస్థితి. తలనొప్పి, వికారం, అలసట, డీహైడ్రేషన్ వంటి లక్షణాలు హ్యాంగోవర్‌లో సాధారణం. హ్యాంగోవర్‌ను పూర్తిగా నివారించడానికి మద్యం సేవించకపోవడమే ఉత్తమ మార్గం అయినప్పటికీ, కొన్ని చిట్కాలు దాని తీవ్రతను తగ్గించడానికి సహాయపడతాయి. హ్యాంగోవర్ అంటే ఏమిటి? మద్యం (ఎథనోల్) ఒక డైయూరెటిక్, అంటే ఇది మూత్రవిసర్జనను పెంచుతుంది, దీనివల్ల డీహైడ్రేషన్ వస్తుంది. మద్యం జీర్ణమైనప్పుడు, అసిటాల్డిహైడ్ అనే విషపూరిత రసాయనం ఉత్పత్తి అవుతుంది, ఇది హ్యాంగోవర్ లక్షణాలకు ప్రధాన కారణం. "పడకగదిలో సుఖం కావాలంటే .. వేడి పాలల్లో ఇది కలిపి తాగండి.. మీకు తిరుగుండదు." హ్యాంగోవర్ లక్షణాలు: మద్యం ఎక్కువగా తాగడం వల్ల తలనొప్పి, వికారం , వాంతులు , అలసట , బలహీనత, డీహైడ్రేషన్ (దాహం, నోరు పొడిబారడం), కండరాల నొప్పులు, తల తిరగడం, కాంతి , శబ్దానికి సున్నితత్వం, చిరాకు, ఏకాగ్రత లేకపోవడం వంటి లక్షణాలు కన్పిస్తాయి. హ్యాంగోవర్ తగ్గించడానికి మార్గాలు: " ఆపరేషన్ చేసి బిడ్డను ఎలా బయటకు తీస్తారంటే?" హ్యాంగోవర్‌ను పూర్తిగా నివారించడానికి మద్యం సేవించకపోవడమే ఉత్తమ మార్గం. మద్యం ఎక్కువగా సేవించినట్లయితే కొన్ని చిట్కాలతో హ్యాంగోవర్ లక్షణాలను తగ్గించుకోవచ్చు. మద్యం సేవించేటప్పుడు , తరువాత పుష్కలంగా నీరు త్రాగాలి. ఆల్కహాల్ డైయూరెటిక్ కాబట్టి, ఇది శరీరం నుండి ద్రవాలను కోల్పోయేలా చేస్తుంది. నీరు, కొబ్బరి నీరు, జ్యూస్‌లు వంటి ద్రవాలను తాగడం వల్ల డీహైడ్రేషన్‌ను నివారించవచ్చు. ఎలక్ట్రోలైట్స్ రీప్లేస్ చేయండి: మద్యం సేవించడం వల్ల శరీరంలోని ఎలక్ట్రోలైట్స్ (సోడియం, పొటాషియం, మెగ్నీషియం) స్థాయిలు తగ్గుతాయి. స్పోర్ట్స్ డ్రింక్స్ లేదా ఎలక్ట్రోలైట్ పౌడర్ కలిపిన నీటిని తాగడం వల్ల కోల్పోయిన ఎలక్ట్రోలైట్స్‌ను తిరిగి పొందవచ్చు. తగినంత విశ్రాంతి తీసుకోండి: మద్యం సేవించిన తరువాత శరీరం కోలుకోవడానికి సమయం పడుతుంది. తగినంత నిద్ర పోవడం చాలా ముఖ్యం. ఒతినెవ "బోటి కూర లొట్టలేసుకుంటూ తింటున్నారా?.. అయితే ఇది మీకే..!" తేలికపాటి ఆహారం తీసుకోండి: మద్యం సేవించిన తరువాత జీర్ణక్రియ మందగిస్తుంది. తేలికగా జీర్ణమయ్యే ఆహారం తీసుకోవడం మంచిది. పండ్లు, కూరగాయలు, సూప్‌లు, టోస్ట్ వంటి ఆహారాలు తీసుకోవచ్చు. తలనొప్పికి మందులు: తలనొప్పి తీవ్రంగా ఉంటే ఐబుప్రోఫెన్ లేదా నాప్రోక్సెన్ వంటి ఓవర్-ది-కౌంటర్ నొప్పి నివారణ మందులు తీసుకోవచ్చు. ఆస్పిరిన్ మరియు పారాసెటమాల్ వంటి మందులను ఖాళీ కడుపుతో తీసుకోకూడదు. విటమిన్ సి: విటమిన్ సి యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది మరియు మద్యం వల్ల కలిగే నష్టాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. అల్లం: అల్లం వికారం మరియు వాంతులను తగ్గించడంలో సహాయపడుతుంది. అల్లం టీ తాగవచ్చు లేదా అల్లం ముక్కను నమలవచ్చు. తేనె: తేనెలో ఫ్రక్టోజ్ ఉంటుంది, ఇది శరీరం ఆల్కహాల్‌ను వేగంగా జీర్ణం చేయడంలో సహాయపడుతుంది. వ్యాయామానికి దూరంగా ఉండండి: హ్యాంగోవర్‌తో ఉన్నప్పుడు వ్యాయామం చేయడం వల్ల డీహైడ్రేషన్ మరియు లక్షణాలు మరింత తీవ్రమవుతాయి. మళ్ళీ మద్యం సేవించవద్దు: "హెయిర్ ఆఫ్ ది డాగ్" అనే పద్ధతిలో హ్యాంగోవర్‌ను తగ్గించడానికి మళ్ళీ మద్యం సేవించడం తాత్కాలిక ఉపశమనాన్ని ఇస్తుంది, కానీ ఇది సమస్యను మరింత తీవ్రతరం చేస్తుంది. నివారణ మార్గం: హ్యాంగోవర్‌ను నివారించడానికి ఉత్తమ మార్గం మద్యం సేవించక పోవడం లేదా మితంగా సేవించడం మంచిది. ఖాళీ కడుపుతో మద్యం సేవించవద్దు. తక్కువ ఆల్కహాల్ శాతం ఉన్న పానీయాలను ఎంచుకోండి. నెవ్మదిగా త్రాగండి మరియు మద్య పానాల మీరు తాగే పరిమి తులను తెలుసుకోండి. హ్యాంగోవర్ చాలా అసౌకర్యంగా ఉంటుంది, కానీ సాధారణంగా ఇది ప్రమాదకరం కాదు. అయితే ఈ అనుసరించడం ద్వారా, మీరు హ్యాంగోవర్ లక్షణాలను తగ్గించ వచ్చు . త్వరగా కోలుకో వచ్చు. లక్షణాలు తీవ్రంగా ఉంటే లేదా ఎక్కువ కాలం కొనసాగితే, వైద్యుడిని సంప్రదించడం మంచిది.

# చికెన్ బోన్స్ తినొచ్చా? తింటే ఏమవుతుంది!



చికెన్ అంటే చాలా మంది ఇష్టంగా తింటారు. కానీ చికెన్ తినేవాళ్ళు చాలా మంది చికెన్ బోన్స్ కూడా తింటూ ఉంటారు. చికెన్ బోన్స్ లో ఉన్న మూలగను బాగా ఇష్టంగా తినే వాళ్ళు ఉంటారు. అయితే చికెన్ బోన్స్ తినొచ్చా .. చికెన్ బోన్స్ తింటే ఏం జరుగుతుంది వంటి అనేక విషయాలను ప్రస్తుతం మనం తెలుసుకుందాం. చికెన్ బోన్స్ తినటం మంచిదేనా? చాలామంది చికెన్ బోన్స్ తినడం మంచిది కాదు అని చెబుతారు కానీ చికెన్ బోన్స్ తినడం మంచిది. అయితే బ్రాయిలర్ చికెన్ బోన్స్ మాత్రం తినొద్దు. నాటు కోడి బోన్స్ తినొచ్చు. చికెన్ బోన్ మజ్జలో కొల్లాజన్, కంజుగేటెడ్ లినోలెయిక్ యాసిడ్, గ్లైసిన్, గ్లూకోసమైన్ తో సహా అనేక ప్రోత్సాహకసమ్మేళనాలు ఉంటాయి.ఇవి మనలో వాపులు, నొప్పులు తగ్గిస్తాయి. మన చర్మ ఆరోగ్యానికి, కీళ్ల పనితీరుకు ఇవి ఎంతగానో దోహదం చేస్తాయి. "వైద్యులు సర్జరీ ఎలా చేస్తారో తెలుసా?" చికెన్ బోన్స్ లో ఫుల్ పోషకాలు యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉండే గ్లైసిన్ మరియు కంజుగేటెడ్ లినోలెయిక్ యాసిడ్ మన శరీర ఆరోగ్యానికి దోహదం చేస్తాయి. అంతేకాదు చికెన్ బోన్స్ లో విటమిన్లు ం మరియు ః, విటమిన్లు ః1, ః5 మరియు ః7 కూడా ఉన్నాయి, ఇవి జీవక్రియ మరియు శక్తి మార్పిడికి సహాయపడతాయి. చికెన్ బోన్స్ మూలుగ లో ఖనిజాలు జింక్, ఐరన్, కాల్షియం మరియు సెలీనియం ఉంటాయి. ఇవి మన శరీరానికి కావలసిన పోషకాలు ఇస్తాయి. బ్రాయిలర్ కోడి బోన్స్ తినటం మంచిది కాదు అయితే బ్రాయిలర్ చికెన్ కు ఇచ్చే ఇంజక్షన్ల కారణంగా వాటి బోన్స్ తినడం మంచిది కాదని చెబుతారు. బ్రాయిలర్ కోళ్లు త్వరగా పెరగడం కోసం వాటికి ఇంజక్షన్లు ఇస్తారు. ఆ ఇంజక్షన్ల ప్రభావం కోళ్ల బోన్స్ పైన ఎక్కువగా ఉంటుంది. ఇవి కోళ్ల ఎముకతో పాటు అందులో ఉండే మూలగ పైన కూడా ప్రభావాన్ని చూపిస్తాయి. అందుకే బ్రాయిలర్ కోళ్లకు చెందిన ఎముకలను తింటే అనారోగ్యమని చెబుతున్నారు. 5 5 00:00 / 01:59 నాటు కోడి బోన్స్ తింటే బోలెడు లాభాలు ఇది వివిధ వ్యాధులకు కారణమవుతుందని చెబుతున్నారు. ముఖ్యంగా ఇలా ఇంజక్షన్లతో పెరిగిన కోళ్ళ ఎముకలు తింటే క్యాన్సర్ మాత్రమే కాదు ఏడు రకాల వ్యాధులు వస్తాయని హెచ్చరిస్తున్నారు. అయితే నాటుకోడికి చెందిన బోన్, బోన్ మారో తినడం మంచిదేనని ఇందులో మంచి పోషకాలు మన శరీరానికి ఎంతగానో దోహదం చేస్తాయని చెబుతున్నారు. కనుక కోడి బోన్స్ తినే విషయంలో ప్రధానంగా ఈ విషయాలను ప్రతి ఒక్కరు గుర్తు పెట్టుకోవాలి.

# ఉదయాన్నే అంజీర వాటర్ తాగండి.. అంతులేని ఆరోగ్యం పొందండి.



అంజీర్ పండు, దీనిని అత్తి పండు అని కూడా అంటారు. ఇది ఒక తియ్యటి, రుచికరమైన పండు. ఇది మధ్యధరా ప్రాంతానికి చెందినది, కానీ ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా సాగు చేస్తున్నారు. అంజీర్ పండులో అనేక పోషకాలు ఉన్నాయి మరియు ఇది ఆరోగ్యానికి చాలా మంచిది. అంతే కాకుండా ప్రతిరోజూ ఉదయం అంజీర్ నీరు తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ఇది పోషకాలతో నిండిన ఒక అద్భుతమైన పండు. దీనిని నీటిలో నానబెట్టి ఉదయాన్నే ఆ నీటిని తాగడం వల్ల శరీరం అనేక విధాలుగా లాభపడుతుంది. అంజీర్ పోషక విలువలు: అంజీర్‌లో విటమిన్లు (విటమిన్ ఎ, విటమిన్ బి, విటమిన్ కె), ఖనిజాలు (కాల్షియం, పొటాషియం, మెగ్నీషియం, ఐరన్), ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. "మద్యం బాబులు జర జాగ్రత్త.. ఇవి తింటే ఇంక అంతే..!" అంజీర్ నీటి ప్రయోజనాలు: జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది: అంజీర్‌లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది మలబద్ధకాన్ని నివారిస్తుంది . జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఉదయాన్నే అంజీర్ నీరు తాగడం వల్ల ప్రేగు కదలికలు సులభమవుతాయి . కడుపు ఉబ్బరం, గ్యాస్ వంటి సమస్యలు తగ్గుతాయి. " ఆపరేషన్ చేసి బిడ్డను ఎలా బయటకు తీస్తారంటే?" బరువు తగ్గడానికి సహాయపడుతుంది: అంజీర్‌లో కేలరీలు తక్కువగా ఉంటాయి . ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది కడుపు నిండిన భావనను కలిగిస్తుంది, దీనివల్ల అతిగా తినడం తగ్గుతుంది . బరువు నియంత్రణలో ఉంటుంది. ఉదయాన్నే అంజీర్ నీరు తాగడం వల్ల జీవక్రియ కూడా మెరుగుపడుతుంది, ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది. గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది: అంజీర్‌లో పొటాషియం ఉంటుంది, ఇది రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇది గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. అంజీర్‌లో ఒమేగా 3 , ఒమేగా 6 ఫ్యాటీ యాసిడ్స్ కూడా ఉంటాయి, ఇవి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది: అంజీర్‌లో ఉండే ఫైబర్ రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇది డయాబెటిస్ ఉన్నవారికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. అయితే, డయాబెటిస్ ఉన్నవారు అంజీర్ తీసుకునే ముందు వైద్యుల సలహా తీసుకోవడం మంచిది."బోటి కూర లొట్టలేసుకుంటూ తింటున్నారా?.. అయితే ఇది మీకే..!" రోగనిరోధక శక్తిని పెంచుతుంది: అంజీర్‌లో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టాన్ని నివారిస్తాయి మరియు రోగనిరోధక శక్తిని పెంచుతాయి. ఉదయాన్నే అంజీర్ నీరు తాగడం వల్ల శరీరం రోగాలతో పోరాడటానికి సిద్ధంగా ఉంటుంది. చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది: అంజీర్‌లో ఉండే విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. ఇది చర్మాన్ని తేమగా ఉంచుతుంది . వృద్ధాప్య ఛాయలను తగ్గిస్తుంది. అంజీర్ నీరు తాగడం వల్ల చర్మం కాంతివంతంగా మారుతుంది. ఎముకలను బలపరుస్తుంది: అంజీర్‌లో కాల్షియం, మెగ్నీషియం, ఫాస్పరస్ ఉంటాయి, ఇవి ఎముకల ఆరోగ్యానికి చాలా ముఖ్యం. ఉదయాన్నే అంజీర్ నీరు తాగడం వల్ల ఎముకలు బలపడతాయి. ఆస్టియోపోరోసిస్ ప్రమాదం తగ్గుతుంది. శక్తిని అందిస్తుంది: అంజీర్ సహజ చక్కెరలకు మంచి మూలం. ఉదయాన్నే అంజీర్ నీరు తాగడం వల్ల శరీరానికి తక్షణ శక్తి లభిస్తుంది . రోజంతా ఉత్సాహంగా ఉంటారు. ంటలవతీబితిబవఎవనిబి అంజీర్ నీటిని ఎలా తయారు చేయాలి: 2-3 అంజీర్ పండ్లను రాత్రంతా ఒక గ్లాసు నీటిలో నానబెట్టండి. ఉదయాన్నే ఆ నీటిని వడగట్టి తాగండి. నానబెట్టిన అంజీర్ పండ్లను కూడా తినవచ్చు. ఉదయాన్నే ఖాళీ కడుపుతో అంజీర్ నీరు తాగడం వల్ల మంచి ఫలితాలు ఉంటాయి. జాగ్రత్తలు: అంజీర్ నీరు ఒక ఆరోగ్యకరమైన పానీయం. దీనిని ప్రతిరోజూ ఉదయం తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు. కొంతమందికి అంజీర్ వల్ల అలర్జీలు వచ్చే అవకాశం ఉంది. అలాంటివారు అంజీర్ తీసుకోకపోవడం మంచిది. డయాబెటిస్ ఉన్నవారు అంజీర్ తీసుకునే ముందు వైద్యుల సలహా తీసుకోవడం మంచిది. అధిక మోతాదులో అంజీర్ తీసుకోవడం వల్ల కడుపు నొప్పి, విరేచనాలు వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది. అయితే, ఏదైనా ఆరోగ్య సమస్య ఉంటే వైద్యుల సలహా తీసుకోవడం ఉత్తమం.

# పోషకాల గని : ఉదయాన్నే ఈ పొడిని ఒక చెంచా తింటే చాలు.. మీలో సగం రోగాలు మాయం

మునగాకుఅనేది "సూపర్ ఫుడ్"గా గుర్తింపు పొందింది.మునగాకు పొడి ప్రాచీన ఆయుర్వేద వైద్య విధానంలో ప్రాధాన్యాన్ని పొందినది. ఇందులో విటమిన్లు, ఖనిజాలు, శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు ఉండటం వలన ఇది రోజువారీ జీవనశైలిలో కీలకమైన భాగంగా మారింది. ప్రతిరోజూ ఒక చెంచా మునగాకు పొడిని ఆహారంలో చేర్చడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు. 1. పుష్కల పోషకాలు మునగాకు పొడిలో ప్రోటీన్లు, విటమిన్ ం, అ, ఇ, కె, కాల్షియం, పొటాషియం, మెగ్నీషియం, ఐరన్ వంటి అనేక పోషకాలు అధికంగా ఉంటాయి. విటమిన్ అ శరీర రోగనిరోధక శక్తిని పెంచుతుంది. క్యాల్షియం ఎముకల బలానికి అవసరం. ఐరన్ రక్తహీనతను తగ్గించి, శరీరానికి శక్తినిస్తుంది. " ఆపరేషన్ చేసి బిడ్డను ఎలా బయటకు తీస్తారంటే?" 2. యాంటీ ఆక్సిడెంట్ గుణాలు మునగాకు పొడిలో యాంటీ ఆక్సిడెంట్లు విరివిగా ఉంటాయి. ఇవి శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌ను తగ్గించి, కేన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులకు అడ్డుకట్ట వేస్తాయి. ఇది చర్మాన్ని కాంతివంతంగా చేస్తుంది. జీర్ణవ్యవస్థను శుభ్రపరుస్తుంది. 3. రోగనిరోధక శక్తి పెంపు మునగాకు పొడిలో ఉన్న విటమిన్ అ , ఇతర జీవక్రియ పదార్థాలు రోగనిరోధక వ్యవస్థను బలపరుస్తాయి. ఇది నిత్యజీవితంలో వస్తువుల కష్మలాలకు మరియు వైరస్‌లకు వ్యతిరేకంగా శరీరాన్ని రక్షిస్తుంది. వైరల్ జ్వరం, తక్కువ రక్తపోటు, ఇన్ఫెక్షన్లను తగ్గించడంలో సహాయపడుతుంది. 4. రక్తపుటల నియంత్రణ మునగాకు పొడిని రోజూ తీసుకోవడం ద్వారా రక్తపోటు సరిగా ఉండేలా చేయవచ్చు. ఇందులో పొటాషియం , వ్యాగ్నీషియం అధికంగా ఉండటం వల్ల రక్తనాళాల మరింత ఆరోగ్యంగా ఉండటానికి సహాయపడుతుంది. ఇది హృదయ సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశాలను తగ్గిస్తుంది. ఖీవఇనీఎఎవనిటవట ఈనీతీ జనీబీ "బోటి కూర లొట్టలేసుకుంటూ తింటున్నారా?.. అయితే ఇది మీకే..!" ఖనీలివతీవట ఃఎ 5. జీర్ణక్రియకు సహాయం మునగాకు పొడిలో ఉన్న ఫైబర్ జీర్ణవ్యవస్థను శుభ్రపరుస్తుంది. గ్యాస్, అపచయం, మరియు జీర్ణక్రియ సమస్యలు ఉండే వారికి ఇది ఎంతో ఉపశమనం ఇస్తుంది. పేగు ఆరోగ్యం మెరుగుపడుతుంది. 6. రక్తంలో చక్కెర నియంత్రణ మధుమేహం ఉన్నవారికి మునగాకు పొడి ఒక అద్భుతమైన సహాయకారి. ఇందులో ఇసోథియోసైనేట్లు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తాయి. ఇది రక్తంలో ఇన్సులిన్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తుంది. 7. చర్మం, జుట్టు ఆరోగ్యం మునగాకు పొడిలో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ ఇ మరియు సప్లిమెంట్లు చర్మం మరియు జుట్టుకు తేజస్సును అందిస్తాయి. చర్మం మీద గుల్లలు, మచ్చలు తగ్గుతాయి. జుట్టు ఒత్తుగా, బలంగా పెరుగుతుంది. జనీబీ ఓజీఎ ంశ్రీబనీ ఒతినెవ "నారింజ విత్తనాలను పడేస్తున్నారా? వీటితో ఏం చేయోచ్చో తెలుసా?" 8. కీళ్ల నొప్పుల నివారణ మునగాకు పొడి శరీరంలో ఇన్ఫ్లమేషన్ తగ్గించడంలో గొప్ప పాత్ర పోషిస్తుంది. ఆర్థరైటిస్, కీళ్ల నొప్పుల వంటి సమస్యలతో బాధపడుతున్న వారికి ఉపశమనం ఇస్తుంది. ఇది యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలను కలిగి ఉండటం వల్ల శరీరంలోని నొప్పులు, వాపులను తగ్గిస్తుంది. 9. దెబ్బతిన్న కణజాలాల పునరుద్ధరణ మునగాకు పొడిలో ఉన్న ప్రోటీన్లు మరియు ఖనిజాలు కణజాలాల పునరుద్ధరణకు తోడ్పడతాయి. ఇది గాయాలు త్వరగా నయం కావడంలో సహాయపడుతుంది. 10. శరీర డిటాక్సిఫికేషన్ మునగాకు పొడి శరీరాన్ని డిటాక్సిఫై చేస్తుంది. ఇది కాలేయం మరియు మూత్రపిండాల పనితీరును మెరుగుపరుస్తుంది. శరీరంలోని వ్యర్థ పదార్థాలను తొలగించి శరీరాన్ని శుభ్రపరుస్తుంది. ఎలా తీసుకోవాలి? ప్రతిరోజూ ఉదయాన్నే తేలికపాటి గోరు వెచ్చని నీటిలో ఒక చెంచా మునగాకు పొడిని కలిపి తాగడం మంచిది. దీనిని ద్రాక్షరసం, పాలు, లేదా స్మూతీల్లో కలుపుకోవచ్చు. ంటలవతీబితిబవఎవనిబి జాగ్రత్తలు మునగాకు పొడిని రోజువారీ జీవితంలో చేర్చడం ద్వారా మీ ఆరోగ్యం బలంగా, సమతౌల్యంగా ఉంటుంది. ఇది ప్రకృతి నిపుణుల ఆహారంగా మారిన ఒక అద్భుతమైన నాచురల్ టానిక్. అయితే ఎక్కువగా తీసుకోవడం శరీరానికి ప్రతికూల ప్రభావాలు చూపవచ్చు. గర్భిణీ స్త్రీలు, వైద్యుల సూచనతో మాత్రమే తీసుకోవాలి.




# స్పోర్ట్స్ న్యూస్

## తొలిసారి వైభవ్ సూర్యవంశీ ప్రతిభను గుర్తించింది అతనే!



రాజస్థాన్ రాయల్స్ యువ సంచలనం, యూనివర్సల్ బేబీ బాస్ వైభవ్ సూర్యవంశీ మరోసారి టాక్ ఆఫ్ ది క్రికెట్ వరల్డ్‌గా మారాడు. ఐపీఎల్ 2026లో భాగంగా బుధవారం సన్ రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన ఎలిమినేటర్ మ్యాచ్‌లో వైభవ్ సూర్యవంశీ(29 బంతుల్లో 97 పరుగులు ) సునామీ బ్యాటింగ్‌తో చెలరేగాడు. దాంతో ఈ మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ 47 పరుగులతో విజయాన్ని అందుకొని క్వాలిఫయర్-2కు అర్హత సాధించింది.ఈ నేపథ్యంలో వైభవ్ సూర్యవంశీ గురించి సోషల్ మీడియాలో తెగ చర్చ జరుగుతోంది. ఈ సిక్సర్ల పిడుగు ప్రతిభను తొలిసారి గుర్తించింది ఎవరా? అని నెటిజన్లు తెగ సెర్చ్ చేస్తున్నారు. తొలిసారి వైభవ్ సూర్యవంశీ ప్రతిభను బిహార్ మాజీ స్పిన్నర్, రాజస్థాన్ రాయల్స్ నెట్ బౌలర్ సమర్ ఖాద్రి గుర్తించాడు. బిహార్‌లోని ఓ స్థానిక మ్యాచులో వైభవ్ సిక్సర్లకు ఆయన ఫిదా అయ్యాడు.ఓసారి రాజస్థాన్ రాయల్స్ మాస్టర్ మైండ్ జుబిన్ టాలెంటెడ్ ప్లేయర్లను గుర్తించాలని సమర్‌కు సూచించగా ఆయన వైభవ్ పేరును పరిచయం చేశాడు. చెన్నైలో స్కౌటింగ్ ట్రయల్‌లో ఆ చిచ్చరపిడుగు 60 బంతుల్లోనే 150పైగా పరుగులు చేశాడు. గంటకు 150 కిలోమీటర్ల వేగంతో వచ్చిన బంతులను కూడా వైభవ్ ఈజీగా బాదడంతో రాజస్థాన్ స్కౌటింగ్ జట్టు ఆశ్చర్యపోయింది.వైభవ్ సూర్యవంశీ గురించి అప్పటి హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్‌కు సమర్ ఖాద్రి చెప్పాడు. ద్రావిడ్ పరీక్షించి మరీ ఐపీఎల్ 2025 మెగా వేలంలో రూ.1.10 కోట్లకు కొనుగోలు చేశాడు. గత సీజన్‌లోనే అవకాశం కల్పించగా.. ఫస్ట్ మ్యాచ్‌లోనే ఆకట్టుకున్నాడు. ఈ సీజన్‌లో కూడా అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా వైభవ్ కొనసాగుతున్నాడు.

## విమర్శలను పట్టించుకోకు.. వైభవ్‌కు రస్సెల్ స్పెషల్ మెసేజ్!



ఐపీఎల్ 2026లో యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ విధ్వంసకర బ్యాటింగ్‌తో ప్రపంచ క్రికెట్ దృష్టిని ఆకర్షిస్తున్నాడు. ఎలిమినేటర్ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై కేవలం 29 బంతుల్లో 97 పరుగులు చేసి మరోసారి సంచలనం సృష్టించిన ఈ 15 ఏళ్ల ఆటగాడిపై ప్రశంసల వర్షం కురుస్తోంది. ఇప్పటికే క్రిస్ గేల్ అత్యధిక సిక్సర్ల రికార్డును వైభవ్ బద్దలు కొట్టాడు. ఈ నేపథ్యంలో వెస్టిండీస్ స్టార్ ప్లేయర్ ఆండ్రీ రస్సెల్ వైభవ్‌ను సోషల్ మీడియా వేదికగా ప్రశంసించాడు. అతడికి పలు కీలక సూచనలు చేశాడు.'నువ్వంటే నచ్చనివాళ్లు ఎన్నో విమర్శలు చేస్తారు. నీకు 15 ఏళ్లు కాదని అంటారు. వాళ్లను పట్టించుకోవాల్సిన అవసరం లేదు. ఇక్కడ 30 ఏళ్ల ఆటగాళ్లు కూడా నువ్వు సాధిస్తున్నది చేయడానికి ప్రయత్నిస్తున్నారు. ఇలాగే కొనసాగు. నీ ఆటతీరును చూసి నేను నీకు అభిమానిగా మారిపోయాను. బౌలర్లను కాదు బంతిని చూడు.. బాదేయ్!' అంటూ తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో పోస్ట్ చేశాడు. ప్రస్తుతం ఇది సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.ఐపీఎల్ చరిత్రలో ఒకే సీజన్‌లో అత్యధిక సిక్సర్లు బాదిన ప్లేయర్‌గా వైభవ్ చరిత్ర సృష్టించాడు. ఈ సీజన్‌లో ఇప్పటికే 65 సిక్సర్లు కొట్టాడు. దీంతో 2012లో క్రిస్ గేల్ నెలకొల్పిన 59 సిక్సర్ల రికార్డును అతడు బ్రేక్ చేశాడు. ఆసక్తికరంగా రస్సెల్ కూడా ఈ జాబితాలో మూడో స్థానంలో ఉన్నాడు. 2019 సీజన్‌లో కేకేఆర్ తరఫున అతడు 52 సిక్సర్లు బాదాడు.

## వైభవ్ సూర్యవంశీ ఆస్తుల విలువ ఎంతో తెలుసా?

యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ పేరు ప్రపంచ క్రీడా వర్గాల్లో మార్మోగిపోతోంది. 15 ఏళ్లకే తన బ్యాటింగ్‌తో రికార్డులు కొల్లగొడుతూ అందరినీ ఆశ్చర్యపరుస్తున్నాడు. ఐపీఎల్ 2026 ఎలిమినేటర్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై కేవలం 29 బంతుల్లో 97 పరుగులు చేసి విధ్వంసం సృష్టించాడు. అయితే ఇప్పుడు వైభవ్ సూర్యవంశీ ఆస్తులకు సంబంధించిన వార్తలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఐపీఎల్ ఆదాయం, ఇళ్లు, అవార్డులు.. అన్నీ కలిపి అతడి నెట్‌వర్త్ సుమారు రూ.7 కోట్ల వరకు ఉంటుందని అంచనా. స్పాన్సర్‌షిప్ ఒప్పందాలు కలిపితే ఈ మొత్తం రూ.10 కోట్లకు పైగానే ఉండొచ్చని సమాచారం.వైభవ్ సూర్యవంశీ రాజస్థాన్ రాయల్స్ తరఫున 2025లో క్రికెట్ అరంగేట్రం చేశాడు. అప్పుడు వైభవ్‌కు 14 ఏళ్లు. ఐపీఎల్ 2025 మెగా వేలంలో ఆర్ఆర్ ఫ్రాంచైజీ అతడిని ఏకంగా రూ. 1.1 కోట్లు పెట్టి కొనుగోలు చేసింది. 14 ఏళ్ల కుర్రాడికి అంత మొత్తం పెట్టడం అప్పట్లో తీవ్ర చర్చనీయాంశమైంది. కానీ ఆడిన మూడో మ్యాచ్‌లోనే 35 బంతుల్లో సెంచరీ బాదేశాడు. అక్కడ మొదలైన విధ్వంసం.. ఇప్పటి వరకు కొనసాగుతూనే ఉంది. వైభవ్ ప్రస్తుత ప్రదర్శనలు చూస్తే ఆ మొత్తం చాలా తక్కువనేనని అభిమానులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఇప్పుడు అతడి సంపాదన, బ్రాండ్ విలువ అమాంతం పెరిగిపోయినట్లు తెలుస్తోంది.వైభవ్ సూర్యవంశీకి ముంబైలో రూ.3 కోట్ల విలువైన లగ్జరీ అపార్ట్‌మెంట్ ఉంది. అతడి స్వస్థలం బిహార్‌లోని సమస్తిపూర్‌లో రూ.60లక్షల విలువ చేసే ఇల్లు ఉంది. ఐపీఎల్ కాంట్రాక్టుల ద్వారా వైభవ్ భారీగా సంపాదిస్తున్నాడు. ప్రతి సీజన్‌కు రూ.1.1 కోట్ల జీతం అందుకుంటున్న అతడు.. మ్యాచ్ ఫీజుల రూపంలో కూడా అదనంగా డబ్బు సంపాదిస్తున్నాడు. ఒక్కో మ్యాచ్‌కు రూ.7.5 లక్షల చొప్పున ఇప్పటివరకు 22 మ్యాచ్‌లు ఆడినందుకు సుమారు రూ.1.65 కోట్లు అందుకున్నట్లు తెలుస్తోంది. అలాగే పలు అవార్డులు, బహుమతులు కూడా అతడి సంపాదనలో భాగమయ్యాయి. ఐపీఎల్ 2025లో అత్యధిక స్ట్రైక్‌రేట్ సాధించినందుకు టాటా కర్వ్ ఈవీ కారును బహుమతిగా అందుకున్నాడు. దీని విలువ సుమారు రూ.17 లక్షలు.అండర్-19 ప్రపంచకప్ 2026 ఫైనల్లో భారత్‌కు విజయం అందించిన తర్వాత అప్పటి బిహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ వైభవ్‌కు రూ.50 లక్షల నగదు బహుమతిని ప్రకటించారు. ఇక బ్రాండ్ ఎండార్స్‌మెంట్లు, స్పాన్సర్‌షిప్ డీల్స్ కూడా వైభవ్ సంపాదనను భారీగా పెంచుతున్నాయి. ఐపీఎల్ ఆదాయం, ఇళ్లు, బహుమతులు కలిపి అతడి నెట్‌వర్త్ సుమారు రూ.7 కోట్ల వరకు ఉంటుందని అంచనా. స్పాన్సర్‌షిప్ ఒప్పందాలు కలిపితే ఈ మొత్తం రూ.10 కోట్లకు పైగానే ఉండొచ్చని సమాచారం.




## కార్లసన్‌కు షాకిచ్చిన ప్రజ్ఞానంద .. నార్వే చెస్ టోర్నీలో సంచలనం



ఓస్లో: భారతీయ గ్రాండ్‌మాస్టర్ ఆర్ ప్రజ్ఞానంద సంచలనం సృష్టించాడు. ప్రపంచ నెంబర్ వన్ ప్లేయర్ మాగ్నస్ కార్లసన్‌పై అద్భుత విజయం సాధించారు. నార్వే చెస్ టోర్నమెంట్‌లో స్వంతగడ్డపై కార్లసన్‌ను ప్రజ్ఞానంద ఓడించాడు. దీంతో మూడు ఫుల్ పాయింట్లను అతను తన ఖాతాలో వేసుకున్నాడు. ఇక వరల్డ్ చాంపియన్ డీ గుకేశ్ మాత్రం మరో ఓటమిని మూటకట్టుకున్నాడు.నార్వేలో కార్లసన్ అజేయయాత్రకు ప్రజ్ఞానంద మరోసారి బ్రేక్ వేశారు. ఏడు సార్లు చాంపియన్ అయిన కార్లస్‌న్‌ను ఆయన స్వంత దేశంలోనే మళ్లీ ఓడించారు. చెస్ చరిత్రలో ఇదో ఘనమైన రికార్డుగా భావిస్తున్నారు. గత ఏడాది కూడా ఇక్కడే కార్లసన్‌పై ప్రజ్ఞానంద విక్టరీ కొట్టాడు.ఇటీవల రొమేనియాలోని బుచారెస్ట్‌లో జరిగిన సూపర్‌బెట్ చెస్ క్లాసిక్ టోర్నీలో ప్రజ్ఞానంద విజయం సాధించారు. అయితే ఆ కాన్ఫిడెన్స్‌తోనే తాజాగా నార్వే చెస్ టోర్నీలో అతను అడుగుపెట్టాడు. ప్రస్తుతం కార్లసన్ కేవలం 1.5 పాయింట్లతో పోరాడుతున్నారు. నార్వే చెస్‌లో క్లాసిక్ విభాగంలో రెండోసారి ప్రజ్ఞానంద గెలుపొందాడు.డీ గుకేశ్‌పై విజయం సాధించిన ఫిరౌజా ప్రస్తుతం టోర్నీలో టాప్ ప్లేస్‌లో దూసుకెళ్తున్నాడు. అతను క్లాసిక్ గేమ్‌లో కీలకమైన 1.5 పాయింట్లు సాధించి మొత్తం 7.5 పాయింట్లతో అగ్రస్థానంలో ఉన్నారు. ఇవాళ ఫోర్త్ రౌండ్‌లో గుకేశ్, కార్లసన్ మధ్య మ్యాచ్ జరగనున్నది. ఈ మ్యాచ్‌పైనే అందరి దృష్టి నెలకొన్నది.

## సిక్స్ మెషీన్.. వైభవ్ సూర్యవంశీపై క్రిస్ గేల్ ప్రశంసలు



చండీఘడ్: యూనివర్సల్ బాస్ క్రిస్ గేల్ యూనివర్సల్ బేబీ బాస్ వైభవ్ సూర్యవంశీపై ప్రశంసలు కురిపించారు. తాజా ఐపీఎల్‌లో గేల్ రికార్డును వైభవ్ బ్రేక్ చేసిన విషయం తెలిసిందే. ఓ ఐపీఎల్ సీజన్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టిన రికార్డు గేల్ పేరిట ఉన్నది. అయితే బుధవారం జరిగిన ఐపీఎల్ మ్యాచ్‌లో రాజస్థాన్ బ్యాటర్ వైభవ్ ఆ రికార్డును బ్రేక్ చేశాడు. 2012 సీజన్‌లో గేల్ 59 సిక్సర్లు బాదాడు. ఇక ఇప్పుడు సూర్యవంశీ ఇప్పటికే 65 సిక్సర్లు కొట్టేశాడు. ఎలిమినేటర్ మ్యాచ్‌లో హైదరాబాద్‌పై అతను ఏకంగా 12 సిక్సర్లు బాదాడు. 29 బంతుల్లో 97 రన్స్ చేసిన వైభవ్‌పై యూనివర్సల్ బాస్ గేల్ ప్రశంసలు కురిపించారు. వైభవ్ సూర్యవంశీ అసాధారణ బ్యాటింగ్ చేస్తున్నాడని, అతనో కొత్త సిక్స్ మెషీన్ అని గేల్ అన్నారు. తన ఇన్‌స్టాగ్రామ్‌లో గేల్ స్పందిస్తూ వైభవ్ ను సిక్స్ మెషీన్‌తో పోల్చారు.ఎలిమినేటర్ మ్యాచ్‌లో మరో రికార్డును నెలకొల్పే అవకాశాన్ని సూర్యవంశీ మిస్సయ్యాడు. ఫాస్టెస్ట్ హండ్రెడ్ చేసే అవకాశాన్ని వైభవ్ చేజార్చుకున్నాడు. ఆ రికార్డును మిస్ కావడం దురదృష్టకరమని, ఎలాగైనా ఆ రికార్డును అతను అధిగమిస్తాడని వైభవ్‌పై గేల్ ప్రశంసలు కురిపించాడు. ఈ సీజన్‌లో ఇప్పటి వరకు సూర్యవంశీ 15 ఇన్నింగ్స్‌లో 680 రన్స్ చేశాడు. యావరేజ్ 45.33గా ఉంది. ఇక స్ట్రయిక్ రేట్ 242.85గా ఉంది. ఓ సెంచరీతో పాటు నాలుగు ఫిఫ్టీలు అతని ఖాతాలో ఉన్నాయి. ఈ సీజన్‌లో వైభవ్ బెస్ట్ స్కోరు 103. 280 బంతులు ఎదుర్కొన్న అతను మొత్తం 55 ఫోర్లు 65 సిక్సర్లు బాదాడు.

## సునీల్ గవాస్కర్ పాదాలను తాకిన సూర్యవంశీ..

చండీఘడ్: ఐపీఎల్ ఎలిమినేటర్ మ్యాచ్‌లో వైభవ్ సూర్యవంశీ తన ప్రతాపాన్ని చూపాడు. హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్ బ్యాటర్ కేవలం 29 బంతుల్లోనే 97 రన్స్ చేసి ప్రత్యర్థిని మట్టికరిపించాడు. ఆ మ్యాచ్‌లో రాజస్థాన్ జట్టు 47 రన్స్ తేడాతో నెగ్గింది. అయితే మ్యాచ్ జరగడానికి ముందు మైదానంలో ప్రాక్టీస్ చేస్తున్న సమయంలో వైభవ్ సూర్యవంశీ తన మనస్తత్వాన్ని చాటుకున్నాడు. సీనియర్ ఆటగాళ్లు సునీల్ గవాస్కర్, సంజయ్ బాంకర్ కాళ్లను తాకి ఆశీర్వాదం తీసుకున్నాడు. బ్రాడ్‌కాస్టింగ్ ఏరియాలో ఉన్న గవాస్కర్, బంగర్‌లు మీడియా మాట్లాడుతున్న సమయంలో.. అక్కడే మైదానంలో ప్రాక్టీస్ చేస్తున్న సూర్యవంశీ అకస్మాత్తుగా ఆ ఇద్దరి వద్దకు పరుగెత్తి, వాళ్ల పాదాలను తాకి ఆశీర్వాదం తీసుకున్నారు. ఇక టీవీ ప్రజెంటర్ జతిన్ సప్రూ పాదాలను కూడా వైభవ్ తాకబోయాడు. ఈ ఘటనకు చెందిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నది.





# సినిమా



## కొత్త స్ట్రాటజీ: పెద్దినే కాదు.. ఆ సినిమాలు కూడా..



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ పెద్ది ఇప్పుడు కొత్త చర్చకు దారితీస్తోంది. బుచ్చిబాబు సనా తెరకెక్కిస్తున్న ఆ పీరియాడిక్ స్పోర్ట్స్ డ్రామాపై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి. అయితే సినిమాను కేవలం మాస్ ఎలివేషన్స్, ఫైట్లకే పరిమితం కాకుండా స్ట్రాంగ్ ఎమోషనల్ డ్రామాతో రూపొందించారని క్లియర్ గా తెలుస్తోంది. స్పోర్ట్స్ ద్వారా గ్రామ ప్రజలను ఒక్కటి చేయడం, ఫ్యామిలీ ఎమోషన్స్ వంటి అంశాలతో తెరకెక్కించారని సమాచారం. అదే ఇప్పుడు టాలీవుడ్ దర్శకుల కొత్త స్ట్రాటజీగా మారినట్లు కనిపిస్తోంది. ఎందుకంటే ప్రస్తుతం కేవలం స్టార్ హీరో ఇమేజ్ తోనే సినిమాలు వర్కౌట్ అవ్వడం లేదు. కంటెంట్ స్ట్రాంగ్ గా ఉంటేనే ఆడియన్స్ థియేటర్లకు వస్తున్నారు. మంచి ఎమోషన్స్, హార్ట్ టచ్ చేసే కథలు ఉంటేనే సినిమాను ఆదరిస్తున్నారు. దీంతో దర్శకులు కూడా కొత్తగా ఆలోచిస్తూ మాస్ కమర్షియల్ ఫార్మాట్ లోనే ఎమోషన్స్ ను యాడ్ చేసే ప్రయత్నం చేస్తున్నారు.ముఖ్యంగా పాన్ ఇండియా మార్కెట్ పెరిగిన తర్వాత అన్ని భాషల ప్రేక్షకులకు కనెక్ట్ అయ్యే యూనివర్సల్ ఎమోషన్స్ పై ఎక్కువ ఫోకస్ పెడుతున్నారు. అదే ఇప్పుడు దర్శకుల మెయిన్ స్ట్రాటజీగా మారింది. అయితే పెద్దినే కాదు.. ప్రస్తుతం పలువురు స్టార్ హీరోల రాబోయే సినిమాలను గమనిస్తే ఇదే ట్రెండ్ క్లియర్ గా కనిపిస్తోంది. ప్రస్తుతం ఆ విషయం హాట్ టాపిక్ గా మారింది. మెగాస్టార్ చిరంజీవి- బాబీ కాంబినేషన్ లో తెరకెక్కుతున్న మెగా 158 కూడా ఎమోషనల్ యాక్షన్ డ్రామాగా రూపుదిద్దుకుంటోందని టాక్. శ్రీలంక బ్యాక్ డ్రాప్ లో సాగే చిత్రంలో చిరంజీవి పోలీస్ ఆఫీసర్ గా కనిపించనున్నారని సమాచారం. అయితే మెయిన్ స్టోరీ లైన్ ఫాదర్ డాటర్ సెంటిమెంట్ అని తెలుస్తోంది. తండ్రీకూతుళ్ల మధ్య రిలేషన్ ను స్ట్రాంగ్ గా చూపించబోతున్నారట. ఇక నందమూరి బాలకృష్ణ- కొరటాల శివ కాంబినేషన్ లో తెరకెక్కనున్న ఔఃఐ 112 కూడా ఇదే దారిలో వెళ్తోంది. కొరటాల శివ సినిమాల్లో సోషల్ మెసేజ్, ఫ్యామిలీ ఎమోషన్స్ ఎంత స్ట్రాంగ్ గా ఉంటాయో తెలిసిందే. ఆ సినిమాలో కూడా పవర్ ఫుల్ మాస్ యాక్షన్ తో పాటు గుండెల్ని తాకే ఫ్యామిలీ ఎమోషన్స్ కు పెద్దపీట వేసినట్లు సమాచారం. రవితేజ నటిస్తున్న ఇరుముడి సినిమా అయితే తండ్రీకూతుళ్ల ఎమోషన్స్ చుట్టూనే తిరుగుతుందని వినికిడి. దర్శకుడు శివ నిర్వాణ ఇంటెన్స్ ఎమోషనల్ యాక్షన్ డ్రామాగా డిజైన్ చేసినట్లు టాక్. ఒక తండ్రి తన కుమార్తె కోసం చేసే పోరాటం ప్రేక్షకులను భావోద్వేగానికి గురి చేస్తుందని ప్రచారం జరుగుతోంది. అదే సమయంలో సూర్య- వెంకీ అట్లూరి కాంబోలో రూపొందుతున్న విశ్వనాథ్ అండ్ సన్స్ కూడా ఫ్యామిలీ ఎమోషన్స్ తోనే తెరకెక్కుతోంది. సునీల్ అలా ఇప్పుడు అనేక మంది దర్శకుల ఆలోచన పూర్తిగా మారిపోయినట్లు కనిపిస్తోంది. ఒకప్పుడు మాస్ ఎలిమెంట్స్ చాలు అనుకునే పరిస్థితి ఉండేది. కానీ ఇప్పుడు ప్రేక్షకులు కంటెంట్ ను చాలా జాగ్రత్తగా చూస్తున్నారు. కథలో స్ట్రాంగ్ ఎమోషన్స్ లేకపోతే ఎంత పెద్ద స్టార్ హీరో సినిమా అయినా కనెక్ట్ కావడం లేదు. అందుకే దర్శకులు కూడా కమర్షియల్ ఫార్మాట్ లోనే హార్ట్ టచింగ్ ఎమోషన్స్ ను యాడ్ చేస్తూ, ప్రేక్షకులతో ఎమోషనల్ కనెక్షన్ క్రియేట్ చేసే స్ట్రాటజీతో కథలను సిద్ధం చేస్తున్నట్లు కనిపిస్తున్నారు. మరి ఎలాంటి హిట్స్ అందుకుంటారో వేచి చూడాలి.

## ఇంటి దొంగల పనేనంటూ దర్శకురాలి ఆవేదన!

బాలీవుడ్ దర్శకురాలు, నిర్మాత జోయా అఖ్తర్‌కు చెందిన ప్రొడక్షన్ హౌస్ కార్యాలయంలో ఊహించని షాక్ తగిలింది. ఆఫీస్ లోపల అత్యంత భద్రంగా దాచిన 66 హార్డ్ డిస్కులు అకస్మాత్తుగా మాయమవ్వడం పరిశ్రమ వర్గాల్లో తీవ్ర కలకలం రేపింది. ప్రొడక్షన్ హౌస్‌కు గుండెకాయ లాంటి డేటా నిక్షిప్తమై ఉండే హార్డ్ డిస్కులు ఇంత పెద్ద సంఖ్యలో చోరీకి గురికావడం బాలీవుడ్‌లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ చోరీ ఘటనపై జోయా అఖ్తర్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఇది బయటి వ్యక్తులు చేసిన పని కాదని కార్యాలయానికి చెందిన ఇంటి దొంగల పనే అయి ఉంటుందని బలంగా అనుమానిస్తున్నారు. డబ్బు కోసం మనుషులు ఎంతటి నీచానికైనా ఒడిగడతారని తాము నమ్మిన వారే ఇలాంటి నమ్మకద్రోహానికి పాల్పడటం బాధగా అనిపిస్తోందని విచారం వ్యక్తం చేశారు. చలనచిత్ర నిర్మాణ రంగంలో హార్డ్ డిస్క్ కోల్పోవడం అంటే వస్తువును కోల్పోవడం కాదు. అందులో కోట్ల రూపాయల విలువైన మేధో సంపత్తి దాగి ఉంటుంది. షూటింగ్ చేసిన ముడి ఫుటేజ్ , ఎడిటింగ్ వర్క్, గ్రాఫిక్స్ డేటా రాబోయే ప్రాజెక్టులకు సంబంధించిన స్క్రిప్ట్‌లు వంటి ఎంతో విలువైన సమాచారం ఆ 66 హార్డ్ డిస్కులలో ఉండే అవకాశం ఉంది. ఈ భారీ నష్టం తో సదరు నిర్మాణ సంస్థకు చెందిన పలు ప్రాజెక్టుల పనులు నిలిచిపోయే ప్రమాదం ఏర్పడింది. ప్రస్తుత డిజిటల్ యుగంలో చిత్ర పరిశ్రమ ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాళ్లలో డేటా భద్రత ఒకటిగా మారింది. ఈ సంఘటన కేవలం జోయా అఖ్తర్ ఆఫీస్‌కు మాత్రమే పరిమితం కాలేదు. బాలీవుడ్‌లోని అన్ని నిర్మాణ సంస్థల అంతర్గత భద్రతా లోపాలను ఎత్తిచూపుతోంది. నమ్మకమే పెట్టుబడిగా నడిచే సినీ రంగంలో సొంత సిబ్బందే ఇలాంటి అక్రమాలకు పాల్పడితే కోట్ల రూపాయల



బడ్జెట్‌తో నిర్మించే చిత్రాల భవిష్యత్తు అంధకారంలో పడుతుందని ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ ఉదంతంపై ఇప్పటికే పోలీసులకు ఫిర్యాదు అందింది. సునీల్ కార్యాలయంలోని సీసీటీవీ ఫుటేజీలను పరిశీలించడంతో పాటు అక్కడ పనిచేసే ప్రస్తుత , పాత సిబ్బందిని పోలీసులు విచారిస్తున్నారు. అంతర్గత వ్యక్తుల ప్రమేయం లేకుండా ఇంత పెద్ద ఎత్తున హార్డ్ డిస్కులను కార్యాలయం నుండి తరలించడం సాధ్యం కాదు కాబట్టి త్వరలోనే ఈ నేరానికి పాల్పడిన సూత్రధారులు దొరుకుతారని యూనిట్ ఆశాభావం వ్యక్తం చేస్తోంది. ఆధునిక చలనచిత్ర పరిశ్రమ భౌతిక భద్రతతో పాటు డిజిటల్ డేటా భద్రతపై మరింత దృష్టి పెట్టాల్సిన సమయం ఆసన్నమైంది. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే క్లౌడ్ స్టోరేజ్ సాంకేతికతను ఉపయోగించడంతో పాటు, కార్యాలయాల్లో సిబ్బంది నియామకం మరియు యాక్సెస్ కంట్రోల్ విషయాల్లో కఠినమైన నిబంధనలను అమలు చేయాలి. అప్పుడే ఇలాంటి చోరీలకు ఆస్కారం ఉండదు.



## చిరూ కోసం అమ్మతో టికెట్ తెప్పించుకున్న సునీల్.. ఎమోషనల్ స్టోరీ వైరల్!

తెలుగు సినీ పరిశ్రమలో కమెడియన్‌గా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటుడు సునీల్ మరోసారి తన మాటలతో వార్తల్లో నిలిచారు. ఒకప్పుడు వరుస కామెడీ పాత్రలతో ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించిన సునీల్, తర్వాత హీరోగా మారి తన అదృష్టాన్ని పరీక్షించుకున్న విషయం తెలిసిందే. అయితే హీరోగా చేసిన సినిమాలు ఆశించిన ఫలితాలు ఇవ్వకపోవడంతో మళ్లీ కమెడియన్‌గా రీఎంట్రీ ఇచ్చిన ఆయన, అక్కడితో ఆగకుండా నెగిటివ్ షేడ్స్ ఉన్న పాత్రలతో కూడా కొత్త ఇమేజ్‌ను నిర్మించుకున్నారు. ప్రస్తుతం తెలుగు మాత్రమే కాకుండా తమిళం, మలయాళం వంటి భాషల్లోనూ వరుస అవకాశాలు అందుకుంటూ కెరీర్‌లో మరో కొత్త దశను ఆస్వాదిస్తున్నారు.పుష్ప సినిమా తర్వాత తన కెరీర్ పూర్తిగా కొత్త మలుపు తిరిగిందని సునీల్ వెల్లడించారు. పుష్ప తర్వాత తన లైఫ్ సర్ప్రైజింగ్ మోడ్‌లో పడిపోయిందని, ఇప్పుడు ఏ భాష నుంచి, ఎలాంటి పాత్ర వస్తుందో తనకు కూడా తెలియదంటూ అంటూ నవ్వుతూ చెప్పారు. జైలర్ లో తన పాత్ర చూసిన తర్వాత తమిళ ఇండస్ట్రీ నుంచి కూడా వరుస అవకాశాలు వస్తున్నాయని వెల్లడించారు. కేరళలో షూటింగ్‌కు వెళ్లినప్పుడు తనను తమిళ యాక్టర్ గా భావించి డైరెక్ట్ గా తమిళంలో సీన్ పేపర్లు ఇస్తున్నారని, భాష తెలియకపోయినా పాత్రలపై ఉన్న నమ్మకంతో దర్శకులు తనను ఎంపిక చేస్తున్నారని అన్నారు. ప్రస్తుతం అన్ని భాషల నుంచి విభిన్నమైన పాత్రలు వస్తుండటంతో నటుడిగా కొత్త అనుభవాలను ఆస్వాదిస్తున్నానని సునీల్ తెలిపారు.




తెలుగు ప్రేక్షకుల ప్రేమే తనను ఈ స్థాయికి తీసుకువచ్చిందని ఆయన కృతజ్ఞతలు తెలిపారు.కెరీర్‌లో కామెడీ, హీరోయిజం, విలనిజం ఇలా విభిన్న కోణాల్లో తనను తాను మార్చుకుంటూ వచ్చిన సునీల్, అసలు హైదరాబాద్‌కు వచ్చిన ఉద్దేశమే నెగిటివ్ రోల్స్ చేయడమని చెప్పడం ఆసక్తిని కలిగించింది. తనకు యాక్టింగ్ అంటే చాలా ఇష్టమని చెప్పిన సునీల్, స్టెప్పులు వేయడం కంటే పాత్రలో నటించడం ఎక్కువ కంఫర్ట్‌గా అనిపిస్తుందని ఆయన పేర్కొన్నారు. గతంలో సినిమాల్లో పాత్రలతో పాటు ప్రత్యేక ఐటెమ్‌లను జోడించేవారని, కానీ ఇప్పుడు ప్రేక్షకుల అభిరుచి పూర్తిగా మారిపోయిందని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా అన్ని భాషల సినిమాలు తెలుగులో డబ్ అవుతున్న తరుణంలో, మన తెలుగు సినిమాలు కూడా ప్రపంచవ్యాప్తంగా ఇతర భాషల్లో విడుదలవుతున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ మార్పుతో నటులకు కూడా విస్తృత అవకాశాలు రావడంతో పాటూ ఆడియన్స్ కూడా కొత్తదనం కోరుకుంటున్నారని ఆయన అభిప్రాయపడ్డారు.తాజాగా మలయాళ సినిమా కట్టలన్ ప్రమోషన్ ఈవెంట్‌లో పాల్గొన్న సునీల్ తన సినీ ప్రయాణం, అభిమానాలు, కెరీర్ టర్నింగ్ పాయింట్స్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇప్పటివరకు ఎంతో మంది హీరోలతో కలిసి పనిచేసినా, మళ్లీ మళ్లీ కలిసి పని చేయాలని అనిపించే హీరో ఎవరని అడిగితే ఆయన వెంటనే చిరంజీవి పేరు చెప్పడం విశేషం. చిరంజీవి గారి సినిమా టికెట్ కోసం థియేటర్ దగ్గర జరిగిన తొక్కిసలాటలో తాను కూడా ఉండేవాడినని, అబ్బాయిలకు టికెట్లు ఇవ్వడం లేదని తన తల్లిని లైన్‌లో నిలబెట్టి టికెట్ తెప్పించుకున్న రోజులు ఉన్నాయని, ఆయన్ని చూసే తనకు డ్యాన్స్, యాక్టింగ్‌పై ఆసక్తి వచ్చిందని, ఆయన వల్లే తనకు ఈ జీవితం దొరికిందంటూ సునీల్ చెప్పారు.

## మెగా హీరోల సినిమాల్లో భక్తి సెంటిమెంట్..

## పెద్దిలో మరింత పవర్‌ఫుల్‌గా!

తెలుగు సినీ పరిశ్రమలో మెగా కుటుంబానికి భక్తి భావనతో ఉన్న అనుబంధం గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ముఖ్యంగా ఆంజనేయస్వామిపై మెగా ఫ్యామిలీకి ఉన్న భక్తి అనేక సందర్భాల్లో బయటపడింది. ఇప్పుడదే సెంటిమెంట్ మరోసారి సిల్వర్ స్క్రీన్‌పై కనిపించబోతుండడం అభిమానుల్లో భారీ ఆసక్తిని పెంచుతోంది. రామ్ చరణ్ హీరోగా, దర్శకుడు బుచ్చిబాబు సాన తెరకెక్కిస్తున్న భారీ సినిమా పెద్దిలో హనుమాన్ రిఫరెన్స్‌తో కూడిన ఓ పవర్‌ఫుల్ సీక్వెన్స్ ఉండబోతుందన్న సమాచారం ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. పెద్ది సినిమాటోగ్రాఫర్ రత్నవేలు చేసిన కామెంట్స్ తో ఈ అంశంపై మరింత హైప్ ఏర్పడింది.ఇప్పటికే గ్రామీణ నేపథ్యంలో సాలిడ్ ఎమోషన్స్, మాస్ యాక్షన్, రూటెడ్ డ్రామాతో తెరకెక్కుతున్న పెద్దిపై భారీ



అంచనాలున్నాయి. అయితే ఇప్పుడు బయటకు వచ్చిన ఈ హనుమాన్ ఎపిసోడ్ సమాచారం సినిమాకు మరో స్పెషల్ ఎట్రాక్షన్ గా మారింది. మెగా కుటుంబం సినిమాల్లో దేవుడి సెంటిమెంట్ కొత్త విషయం కాదు. గతంలో చరణ్ నటించిన రంగస్థలం సినిమాలో కూడా హనుమాన్ రిఫరెన్స్ కీలకంగా నిలిచింది. ఇప్పుడదే ఫీలింగ్‌ను మరింత భారీ స్థాయిలో పెద్దిలో ప్రెజెంట్ చేయబోతున్నారనే టాక్ వినిపిస్తోంది.ఇక మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న ఫాంటసీ మూవీ విశ్వంభరలో కూడా ఓ స్పెషల్ హనుమాన్ ఎపిసోడ్ ఉండబోతుందన్న వార్తలు ఇప్పటికే సినీ వర్గాల్లో చక్కర్లు కొడుతున్నాయి. సోషియో ఫాంటసీ జానర్‌లో తెరకెక్కుతున్న ఈ సినిమాలో ఆధ్యాత్మిక అంశాలను భారీ విజువల్స్‌తో చూపించబోతున్నారని టాక్. ఇలా ఒకవైపు విశ్వంభర, మరోవైపు పెద్ది సినిమాల్లో హనుమాన్ సెంటిమెంట్ హైలైట్ అవుతుండటంతో మెగా ఫ్యామిలీ భక్తి కోణం ఇప్పుడు మరోసారి చర్చనీయాంశంగా మారింది. అభిమానులు కూడా దీనిని కేవలం సినిమా ఎలిమెంట్‌గా కాకుండా, మెగా హీరోల వ్యక్తిగత నమ్మకాల ప్రతిబింబంగా చూస్తున్నారు.ఇటీవలి కాలంలో తెలుగు సినిమాల్లో డివోషనల్ ఎలివేషన్స్‌కు మంచి రెస్పాన్స్ వస్తోంది. ముఖ్యంగా మాస్ సీన్స్ లో భక్తి అంశాన్ని జోడిస్తే థియేటర్లలో వచ్చే రెస్పాన్స్ నెక్స్ట్ లెవెల్‌లో ఉంటుందని మేకర్స్ భావిస్తున్నారు. పెద్దిలో కూడా అదే ఫార్ములాను బలంగా వాడుతున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా రత్నవేలు కెమెరా వర్క్, పవర్‌ఫుల్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, రామ్ చరణ్ స్క్రీన్ ప్రెజెన్స్.. అన్నీ కలిసి ఈ హనుమాన్ సీక్వెన్స్‌ను సినిమాకే హైలైట్‌గా నిలబెట్టొచ్చని సినీ వర్గాలు చెబుతున్నాయి. థియేటర్లలో ఈ సీన్ కు ఫ్యాన్స్ నుంచి పూనకాల రియాక్షన్స్ రావడం ఖాయమనే కామెంట్స్ ఇప్పటికే సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.డైరెక్టర్ బుచ్చిబాబు సానా ఎమోషన్స్‌ను మాస్ ఎలివేషన్స్‌తో మిక్స్ చేయడంలో తనదైన స్టైల్ కలిగిన డైరెక్టర్ గా పేరు తెచ్చుకున్నారు. ఇప్పుడు పెద్దిలో హనుమాన్ రిఫరెన్స్‌ను కథలో భాగంగా ఎలా మిళితం చేశారన్నది ఆసక్తికరంగా మారింది.

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**